గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GTV GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GTV GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 188, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, బుధవారం - 14 - ఆగష్టు - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

హిండెన్‌బర్గ్ ఆరోపణలపై సుప్రీం కోర్టులో పిటిషన్..!

- పిటిషన్ దరఖాస్తులను నమోదు చేయమని రిజిస్ట్రీని ఆదేశించాలని సుప్రీంకోర్టును కోరారు
- పెట్టుబడిదారుల నష్టంపై కేంద్ర ప్రభుత్వం సెబీ వివరణాత్మక నివేదికను దాఖలు చేయాలని తివారీ

గ్రీన్ ఎనర్జీ కోసం పన్ను రాబడి ముఖ్యం

ఢిల్లీ : దేశంలో పునరుత్పాదక శక్తి పెంపుదలపై దృష్టి సారించిన నేపథ్యంలో గ్రీన్ పవర్ కోసం వివిధ ఆవిష్కరణలకు సంబంధించి గ్లోబల్ ఫండ్స్ అందుబాటులో లేనప్పుడు పన్ను రాబడి ద్వారా వచ్చే నిధులు ఈ రంగానికి ఉపయోగపడుతాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆగస్టు 13 న చెప్పారు. భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్

2036 నాటికి 152 కోట్లు దాటనున్న జనాభా-పెరగనున్న మహిళలు

- 2036 నాటికి స్వల్పంగా పెరిగి 48.8 శాతానికి చేరనున్నట్లు తెలిపింది
- జననాల వృద్ధి తగ్గడమే ఇందుకు కారణం
- ప్రపంచ జనాభాలో అగ్రస్థానంలో ఉన్న భారత్ మరిన్ని రికార్డులు బద్దలు కొట్టే దిశగా
- జనాభాను పెంచుకోబోతందన్న అంశంపై కేంద్రం తాజా అంచనాలు

ఢిల్లీ: ప్రస్తుతం ప్రపంచ జనాభాలో అగ్రస్థానంలో ఉన్న భారత్ మరిన్ని రికార్డులు

కాకినాడ పోర్టు ఏ ఒక్క కుటుంబానిదీ కాదు

కాకినాడ యాంకరేజి పోర్టు వద్ద చెక్ పోస్టును తనిఖీ చేసిన నాదెండ్ల

రేషన్ మాఫియా అక్రమాలపై సీఎంతో చర్చిస్తామని వెల్లడి

సీఐడీతో గానీ, ఇతర సంస్థలతో గానీ విచారణ జరిపిస్తామని స్పష్టీకరణ

అమరావతి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాకినాడ పోర్టు కేంద్రంగా సాగుతున్న బియ్యం రవాణా మిగతా..2లో

కేసీఆర్ కు బిగ్ షాక్ ప్లాన్ చేసిన రేవంత్ రెడ్డి!!

- బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, నేతలు రోజుకు ఒక అంశం పైన రేవంత్ సర్కార్ ను టార్గెట్
- రైతులకు రుణమాఫీ చేసిన తర్వాత ప్రజలు కాంగ్రెస్ పార్టీ పైన కాస్త సానుకూలత వచ్చింది
- కేటీఆర్, హరీష్ రావు చేసే వ్యాఖ్యలను తిప్పి కొట్టడంలో రేవంత్ క్యాబినెట్ మంత్రులు ఫెయిల్
- కేసీఆర్ కు చెక్ పెట్టే బిగ్ ప్లాన్ లో రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం

హైదరాబాద్ :తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ని టార్గెట్ చేస్తూ ఇటీవల కాలంలో బిఆర్ఎస్ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, మిగతా..2లో

రూ.5 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం

- ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులు అస్వస్థతకు గురి కావడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది
- గురుకులంలో చనిపోయిన విద్యార్థి తల్లిదండ్రులను పరామర్శించారు
- పెద్దాపూర్ గురుకులంలో మిగిలిపోయిన పనులను తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ

హైదరాబాద్ : జగిత్యాల జిల్లాలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలను రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సందర్శించారు. మిగతా..2లో

వైద్యురాలిపై హత్యాచారం కేసు సీబీఐకి అప్పగింత...

ఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా లేడీ డాక్టర్ రేప్ అండ్ మర్డర్ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తూ కోల్‌కతా హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కేసు విచారణను మూడు వారాల పాటు హైకోర్టు వాయిదా వేసింది. ఈ కేసు విచారణకు ఆదివారం వరకు కోల్‌కతా పోలీసులకు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ డెడ్‌లైన్ విధించారు. అయితే దీదీ డెడ్‌లైన్ కంటే ముందే హైకోర్టు కేసు విచారణను సీబీఐకి అప్పగించింది. కోల్‌కతా ఆర్‌జీ కర్ మెడికల్ ఆస్పత్రి ప్రిన్సిపల్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను వేరే మెడికల్ కాలేజ్ బదిలీ మీద పంపడం కాదు.. సెలవులపై వెళ్లాలని హైకోర్టు ఆదేశించింది. జూనియర్ డాక్టర్ హత్యను ఆస్పత్రి అధికారులు కప్పిపుచ్చే ప్రయత్నం చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. అతి దారుణంగా మిగతా..2లో

చంద్రబాబు సంచలన నిర్ణయం.. విశాఖ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు కూటమి దూరం

- గెలవడం కష్టం కాకున్నా హుందా రాజకీయాల కోసమే నిర్ణయమన్న చంద్రబాబు
- అధినేత నిర్ణయంపై పార్టీ నేతల హర్షం
- నేటితో ముగియనున్న ఉప ఎన్నిక నామినేషన్ల గడువు

ఏపీలో చర్చ మొదలైంది

- కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో మోసమే కనిపిస్తోందని వైఎస్ జగన్
- జన్మభూమి కమిటీలు చుట్టూ, తెలుగుదేశం నాయకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వచ్చింది
- ఇంగ్లిషు మీడియం చదువులు అటకెక్కే పరిస్థితి నెలకొంది
- మాట తప్పకుండా మేనిఫెస్టోనే అమలు చేశామని పేర్కొన్నారు

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగు దేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘాటు విమర్శలు సంధించారు.

నాలుగోసారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మాత్రం అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూడా సమాన ప్రాధాన్యత

సంక్షేమ పథకాలను కొనసాగించక తప్పని పరిస్థితి నెలకొంది

ఎన్డీయే కూటమి ప్రభుత్వం తాజాగా మహిళలకు మరో పథకాన్ని తీసుకొచ్చింది

ఏపీలోని అన్ని ఆసుపత్రుల పనితీరు దేశంలోని అన్ని రాష్ట్రాలకన్నా ముందుండాలి

ఏపీలో మహిళలకు మరో పథకాన్ని ప్రారంభిస్తున్న చంద్రబాబు

అమరావతి : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపచేయాలని, సంపదను సృష్టించాలంటూ తరుచుగా చెప్పే ముఖ్యమంత్రి చంద్రబాబు నాలుగోసారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత

వరల్డ్ క్లాస్ నగరంగా అమరావతి.. చంద్రబాబు దూకుడు!!

- అమరావతిని ప్రపంచం గుర్తించే లెవల్ లో తీర్చి దిద్ది ఏపీకి పెట్టుబడులు
- తాజాగా సీఎం నారా చంద్రబాబు నాయుడుతో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు భేటీ
- అమరావతిలో క్షేత్ర స్థాయిలో పర్యటించి నిర్మాణంలో ఉన్న భవనాలను వారు పరిశీలించారు
- ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం అమరావతికి అండగా ఉండేందుకు సానుకూలంగా ఉంది

నలుగురు సభ్యులతో కూడిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం గత రెండు రోజులుగా అమరావతిలో పర్యటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో సచివాలయంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, సీఆర్డీయే కమిషనర్ కాటంనేని భాస్కర్ తో కలిసి వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు నాయుడు భేటీ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజధాని అమరావతి విషయంలో సీఎం చంద్రబాబు చాలా సీరియస్ గా ఫోకస్ చేస్తున్న విషయం తెలిసిందే. రాజధాని అమరావతిని ప్రపంచం గుర్తించే మిగతా..2లో

భరతనాట్య ప్రదర్శనతో రికార్డులకెక్కిన చైనా బాలిక

కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర నుంచి మేల్కొన్నందుకు సంతోషం: కేటీఆర్

హిండెన్‌బర్గ్ ఆరోపణలపై
సుప్రీం కోర్టులో పిటిషన్..!

ఢిల్లీ: హిండెన్‌బర్గ్ ఆరోణలపై తాజాగా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు అయింది. పిటిషన్‌ను నమోదు చేయడానికి సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ నిరాకరించినట్లు పిటిషనర్ ఫిర్యాదు చేశారు. పిటిషన్ దరఖాస్తులను నమోదు చేయమని రిజిస్ట్రీని ఆదేశించాలని సుప్రీంకోర్టును కోరారు. అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీలకు వ్యతిరేకంగా %ఖూ% షార్ట్-సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన మోసం ఆరోపణలను పరిష్కరించడానికి తీసుకున్న చర్యపై సెబీ నుంచి స్టేటస్ రిపోర్ట్ కోరిన దరఖాస్తును జాబితా చేయడానికి కోర్టు రిజిస్ట్రీ నిరాకరించడాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో అప్పీల్ చేశారు ఓ లాయర్. న్యాయవాది విశాల్ తివారీ దాఖలు చేసిన అప్పీల్‌లో జనవరి 3న నాటి ఆదేశాలలో సుప్రీం కోర్టు తన విచారణను పూర్తి చేయడానికి సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి)కి మూడు నెలల గడువు ఇచ్చింది. ఆ క్రమంలో అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ చేసిన స్టాక్ మానిప్యులేషన్ ఆరోపణలపై జోక్యం చేసుకోవడానికి లేదా తదుపరి చర్యలకు ఆదేశించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ వివాదంపై వార్తాపత్రికల నివేదికల ద్వారా వెళ్లలేమని లేదా నిపుణుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోలేమని అత్యున్నత న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది. అయితే ఈ విషయంలో ఏదైనా తదుపరి చర్య అవసరమా లేదా అని సెబీకే వదిలి వేసింది. ఈ విచారణను ఈ కాలక్రమంలో "ప్రాధాన్యంగా" పూర్తి చేయాలని కోర్టు ఆదేశించాలని తివారీ కోరారు. జూన్ 3న సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అదానీ-హిండెన్‌బర్గ్ వ్యవహారంలో సెబీ దర్యాప్తు ని వేదికను సమర్పించింది. భారతీయ సెక్యూరిటీల మార్కెట్ పటిష్టతను మెరుగుపరిచేందుకు కోర్టు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకున్నారా లేదా అనే అంశంపై కేంద్ర ప్రభుత్వంతో పాటు సెబీ కూడా స్టేటస్ రిపోర్టును సమర్పించింది. లోక్‌సభ 2024 ఫలితాల తర్వాత షేర్ మార్కెట్ పతనం, పెట్టు బడిదారుల నష్టంపై కేంద్ర ప్రభుత్వం సెబీ వివరణాత్మక నివేదికను దాఖలు చేయాలని తివారీ కోరారు. అయితే, ఆగస్ట్ 5న, కోర్ట్ రిజిస్ట్రార్ దరఖాస్తును "పూర్తిగాజిస్ట్రార్ దరఖాస్తు తప్పుగా భావించారు" అని ఎటువంటి సహేతుకమైన కారణాన్ని వెల్లడించలేదని పేర్కొంటూ సుప్రీం కోర్టుకు వెళ్లారు. తివారీ వైఖరికి విరుద్ధంగా సెబీ దర్యా ప్తునకు కోర్టు ఎలాంటి గడువు విధిం చలేదని రిజిస్ట్రార్ వాదించారు. అదానీ గ్రూప్‌కు వ్యతిరేకంగా 2023 హిండెన్‌బర్గ్ నివేదిక ప్రచురించిన తర్వాత నష్టాలను చవిచూసిన ప్రజలకు, పెటుబడిదారులకు సెబీ దర్యాప్తు ముగింపులు ఏమిటో తెలుసుకోవడం చాలా ముఖ్యం అని తివారీ పేర్కొన్నారు.

గ్రీన్ ఎనర్జీ కోసం పన్ను రాబడి ముఖ్యం
మొదటి పేజి తరువాయి

గ్రీన్ పవర్ కోసం వివిధ ఆవిష్కరణలకు సంబంధించి గ్లోబల్ ఫండ్స్ అందుబాటులో లేనప్పుడు పన్ను రాబడి ద్వారా వచ్చే నిధులు ఈ రంగానికి ఉపయోగపడుతాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆగస్టు 13 న చెప్పారు. భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌లో మాట్లాడిన ఆమె, పన్నులను సున్నాకు తీసుకురావాలని నేను కోరుకుంటున్నాను, కానీ దేశం ముందున్న సవాళ్ల కారణంగా భారతదేశ పన్నులను శూన్యంగా చేయలేమని ఆమె అన్నారు. భారత్ స్వంత నిధులతో శిలాజ ఇంధనం నుండి పునరుత్పాదక శక్తికి మారడానికి ముందుకు సాగుతుంది. ఈ దిశగానే భారీగా పెట్టుబడులు పెడుతోంది. దీనికోసం ప్రపంచ నిధులకు వేచి ఉండలేము. పునరుత్పాదక శక్తి పరివర్తన స్థిరంగా ఉండాలంటే, వినూత్న పరిష్కారాలు అవసరం. పన్నుల ద్వారా వచ్చే డబ్బును పరిశోధనలకు నిధులు సమకూర్చేందుకు చాలా ముఖ్యం అని నిర్మలా చెప్పారు. గ్రీన్ ఎనర్జీ కోసం ఇంధన నిల్వలో అగ్రగామిగా ఉండాలి. సౌరశక్తిని నిల్వ చేసుకునే సామర్థ్యం మనకు లేదు. దీనిని నిల్వ చేయడానికి బ్యాటరీ సామర్థ్యాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది, బ్యాటరీ నిల్వలో భారతదేశం ముందంజలో నిలిచే వరకు, దేశం బొగ్గు, ముడి చమురు వంటి శిలాజ ఇంధనాలపై ఆధారపడి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి మాట్లాడుతూ, 2024 మార్చిలో, ఎఐ సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి రూ.10,300 కోట్ల కంటే ఎక్కువ కేటాయింపులను కేబినెట్ ఆమోదించిందని చెప్పారు. అంతేకాకుండా, సెమీకండక్టర్ చిప్‌ల అసెంబ్లీ, టెస్టింగ్, ప్యాకేజింగ్ కోసం భారతదేశం మూడు యూనిట్లను ఏర్పాటు చేసినట్లు సీతారామన్ తెలిపారు.

2036 నాటికి 152 కోట్లు
దాటనున్న జనాభా-పెరగనున్న మహిళలు
మొదటి పేజి తరువాయి

భారత్ మరిన్ని రికార్డులు బద్దలు కొట్టే దిశగా సాగుతోంది. ఇప్పటికే 144 కోట్ల జనాభాతో టాప్ లో ఉన్న భారత్.. వచ్చే పుష్కర కాలంలో ఏ మేరకు జనాభాను పెంచుకోబోతందన్న అంశంపై కేంద్రం తాజా అంచనాలు విడుదల చేసింది. దీని ప్రకారం భారత్ 2036 నాటికి 152 కోట్ల జనాభాను దాటేస్తుందని అంచనా వేసింది. అలాగే మహిళల వృద్ధి రేటు కూడా పెరకబోతోందని తెలిపింది. ఈ మేరకు కేంద్ర గణాంకాలు మరియు కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ వివరాలు వెల్లడించింది. కేంద్ర గణాంకాలు మరియు కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ దేశంలో జనాభా పెరుగుదలపై తాజా అంచనాలు వెల్లడించింది. ఇందులో 2036 నాటికి 152.2 కోట్లకు దేశ జనాభా చేరబోతోంది. అలాగే మహిళా జనాభా స్వల్పంగా పెరగనుంది. 2011లో మహిళా జనాభా దేశం మొత్తం జనాభాలో 48.5 శాతం ఉండగా.. అది 2036 నాటికి స్వల్పంగా పెరిగి 48.8 శాతానికి చేరనున్నట్లు తెలిపింది. అంటే ఓవరాల్ గా చూస్తే వచ్చే 12 ఏళ్లలో మహిళా జనాభా కేవలం 0.3 శాతమే పెరగనుంది. 2023లో మహిళలు మరియు పురుషులు పేరుతో వెలువరించిన ఈ నివేదికలో వచ్చే 12 ఏళ్లలో 15 ఏళ్ల లోపు జనాభా కూడా తగ్గనున్నట్లు తెలిసింది. జననాల వృద్ధి తగ్గడమే ఇందుకు కారణం. అలాగే 60 ఏళ్లకు పైగా వ్యక్తుల జనాభా పెరగనున్నట్లు తేలింది. 2036 నాటికి భారత్ లో మహిళా జనాభా పెరుగుదల వల్ల ప్రస్తుతం ఉన్న స్త్రీపురుషుల నిష్పత్తి 943 నుంచి 952కు చేరబోతోందని ఈ రిపోర్టు తెలిపింది. దీంతో స్త్రీ పురుషుల సమానత్వం దిశగా మరో అడుగు పడుతుందని అంచనా వేశారు.తద్వారా దేశంలో స్త్రీపురుష సమానత్వం కోసం ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు కొంతమేర ఫలితం ఇచ్చినట్లే భావిస్తున్నారు.

భరతనాట్య ప్రదర్శనతో
రికార్డులకెక్కిన చైనా బాలిక

ఢిల్లీ: పొరుగు దేశం చైనాలో మన సంప్రదాయ నృత్యానికి ఆదరణ పెరుగుతోంది. భరత నాట్యం నేర్చుకోవడానికి చైనా చిన్నారులు క్యూ కడుతున్నారు. తాజాగా బీజింగ్ లో చైనా బాలిక లియ్ ముజి (13) అరంగేట్రం ప్రదర్శన చేసింది. చైనాలో చైనా టీచర్ దగ్గర భరత నాట్యం నేర్చుకుని సోలోగా అరంగేట్రం చేసిన తొలి బాలికగా ముజి రికార్డు సృష్టించింది. చైనాలో భారత రాయబారి ప్రదీప్ రావత్ అర్ధాంగి శ్రుతి రావత్ చీఫ్ గెస్ట్ గా హాజరై బాలికను అభినందించారు. ఈ నెలాఖరులో ముజి చెన్నైలోనూ నాట్య ప్రదర్శన చేయనుందని బాలిక గురువు జిన్ షాన్ షాన్ చెప్పారు. గత పదేళ్లుగా ముజికి నాట్యం నేర్పిస్తున్నట్లు వివరించారు. భరత నాట్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు తొలిసారిగా గురువు, ఇతరుల ముందు ప్రదర్శన చేయడాన్ని అరంగేట్రంగా వ్యవహరిస్తారు. అరంగేట్రం పూర్తిచేసిన విద్యార్థి సొంతంగా ప్రదర్శనలు ఇవ్వడానికి, ఇతరులకు నాట్యం నేర్పడానికి గురువు అనుమతి లభిస్తుంది. లియ్ ముజి గురువు జిన్ షాన్ షాన్ భరత నాట్యంపై మక్కువతో చెన్నైకి వచ్చి నాట్యం నేర్చుకున్నారు. ఆపై 1999లో ఢిల్లీలో అరంగేట్రం చేశారు. ఆ తర్వాత చైనాకు వెళ్లి డ్యాన్స్ స్కూలు ఏర్పాటు చేసి చైనా చిన్నారులకు నాట్యం నేర్పిస్తున్నారు.

వైద్యురాలిపై హత్యాచారం కేసు
సీబీఐకి అప్పగింత...
మొదటి పేజి తరువాయి

కేసు విచారణను మూడు వారాల పాటు హైకోర్టు వాయిదా వేసింది. ఈ కేసు విచారణకు ఆదివారం వరకు కోల్‌కతా పోలీసులకు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ డెడ్‌లైన్ విధించారు. అయితే దీదీ డెడ్‌లైన్ కంటే ముందే హైకోర్టు కేసు విచారణను సీబీఐకి అప్పగించింది. కోల్‌కతా ఆర్‌జీ కర్ మెడికల్ ఆస్పత్రి ప్రిన్సిపల్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను వేరే మెడికల్ కాలేజ్ బదిలీ మీద పంపడం కాదు.. సెలవులపై వెళ్లాలని హైకోర్టు ఆదేశించింది. జూనియర్ డాక్టర్ హత్యను ఆస్పత్రి అధికారులు కప్పిపుచ్చే ప్రయత్నం చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. అతి దారుణంగా అత్యాచారం చేసి చంపేస్తే .. ఆమె ఆత్మహత్య చేసుకున్నట్టు తొలుత కుటుంబసభ్యులకు ఫోన్ వచ్చినట్టు తెలుస్తోంది. ఘటన జరిగిన ఉదయం నుంచి ఏం జరిగిందనే వివరాలను రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు సమర్పించింది. ఈ క్రమంలో ధర్మాసనం ఈ కేసును సీబీఐకి అప్పగించింది. ప్రధాన న్యాయమూర్తి టీఎస్ శివజ్ఞానం నేతృత్వంలోని డివిజన్ బెంచ్.. వైద్యురాలిపై అత్యాచారం, హత్య గురించి ఇప్పటివరకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రశ్నించింది. ఎక్కువ సమయం వృధా చేస్తే, ఎక్కువ ఆధారాలు మాయమవుతాయని.. ఈ కేసులో అన్ని పత్రాలను సీబీఐకి అందజేయాలని ఆదేశించింది. సీబీఐ వెంటనే ఈ దర్యాప్తును ప్రారంభిస్తుందని న్యాయమూర్తి పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు విచారణ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ కేసు పత్రాలను ఇంటిలిజెన్స్ అధికారులు స్వయంగా సేకరించనున్నారు. నిందితుడు సంజయ్‌రాయ్ కోల్‌కతా ఆర్‌జీ కర్ మెడికల్ ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్‌ను అతి కిరాతకంగా రేప్ చేసి చంపేశాడు. హాస్పిటల్ సెమినార్ హాల్లో చదువుకుంటున్న లేడీ డాక్టర్‌ను పాశవికంగా అత్యాచారం చేసి అనంతరం దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటనపై డాక్టర్లు దేశవ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. ఎమర్జెన్సీ విధులను కూడా బహిష్కరించారు. ఢిల్లీ ఎయిమ్స్ , లక్నోలో వైద్యులు ఆందోళనలను మరింత తీవ్రతరం చేశారు. ..నల్లదుస్తులు ధరించి నిరసన తెలిపారు.

వరల్డ్ క్లాస్ నగరంగా అమరావతి.. చంద్రబాబు దూకుడు!!
మొదటి పేజి తరువాయి

రాజధాని అమరావతిని ప్రపంచం గుర్తించే లెవల్ లో తీర్చి దిద్ది ఏపీకి పెట్టుబడులను ఆకర్షించాలనే ప్లాన్ లో ఉన్నారు సీఎం చంద్రబాబు, ఈ క్రమంలో రాజధాని అమరావతి నిర్మాణానికి శరవేగంగా అడుగులు వేస్తున్నారు.

చంద్రబాబుతో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల భేటీ

ఈ క్రమంలో తాజాగా సీఎం నారా చంద్రబాబు నాయుడుతో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు భేటీ అయ్యారు. నలుగురు సభ్యులతో కూడిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం గత రెండు రోజులుగా అమరావతిలో పర్యటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో సచివాలయంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, సీఆర్డీయే కమిషనర్ కాటంనేని భాస్కర్ తో కలిసి వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు.

వరల్డ్ బ్యాంక్ ప్రతినిధుల మూడు రోజుల పర్యటన

ఈ బృందంలో వరల్డ్ బ్యాంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సీనియర్ స్పెషలిస్ట్ రఘు కేశవన్, లీడ్ ట్రాన్స్పోర్ట్ స్పెషలిస్ట్ గెరాల్డ్ పాల్ అలీవియర్,సీనియర్ అర్బన్ స్పెషలిస్ట్ కింగ్ యున్ షెన్, సౌత్

ఏషియా అర్బన్ ప్రాక్టీస్ మేనేజర్ అబేదాలిరజాక్ ఎఫ్.ఖలీల్ ఉన్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా శనివారం విజయవాడకు వచ్చిన ప్రపంచ బ్యాంక్ బృందం మధ్యాహ్నం వరకూ విజయవాడ సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు.

రాజధాని అమరావతిలో పర్యటించిన వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు సీఆర్డీయే గురించి అమరావతి ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి గురించి అధికారులు ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందానికి వివరించారు. శనివారం మధ్యాహ్నం అమరావతిలో క్షేత్ర స్థాయిలో పర్యటించి నిర్మాణంలో ఉన్న భవనాలను వారు పరిశీలించారు. రెండో రోజు ఆదివారం రాజధానిలోని రోడ్లను, కొండవీటి వాగు ఎత్తిపోతల పంప్ హౌస్ పనులను పరిశీలించడం తో పాటు విట్, ఎస్ఆర్ఎం, ఎయిమ్స్ లను పరిశీలించారు.

ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి నిర్మాణ వివరాలు చెప్పిన చంద్రబాబు

సోమవారం సెక్రటేరియట్ లో సీఎం చంద్రబాబుతో వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు భేటీ అయ్యారు. ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి నిర్మాణంలో ఎలా ముందుకెళ్తుందనే దానిపై వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులకు సీఎం వివరించారు. ప్రపంచంలోని ఉత్తమ ప్రమాణాలు, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని అమరావతి నిర్మాణం చేపడుతున్నట్లు సీఎం చంద్రబాబు వారికి వివరించారు.

అమరావతికి అండగా ప్రపంచ బ్యాంకు

చంద్రబాబు తో మాట్లాడిన అనంతరం ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం అమరావతికి అండగా ఉండేందుకు సానుకూలంగా ఉందని సీఆర్డీయే అధికారులు చెప్పారు. మరోమారు ప్రపంచ బ్యాంకు ఉన్నతాధికారుల బృందం మళ్ళీ మన రాష్ట్రానికి వస్తుందని, ఆ తర్వాతే రాబోయే రుణంపై స్పష్టత వస్తుందని అన్నారు.

కేసీఆర్ కు బిగ్ షాక్ ప్లాన్ చేసిన రేవంత్ రెడ్డి!!
మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, నేతలు రోజుకు ఒక అంశం పైన రేవంత్ సర్కార్ ను టార్గెట్ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేసిన తర్వాత ప్రజలు కాంగ్రెస్ పార్టీ పైన కాస్త సానుకూలత వచ్చింది.

రేవంత్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్న కేటీఆర్, హరీష్ రావులు

ఇక ఆ తర్వాత వరుసగా రేవంత్ రెడ్డి బృందం పెట్టుబడుల కోసం విదేశాలలో పర్యటించడం కూడా ఓ రకంగా తెలంగాణ రాష్ట్రానికి సానుకూల అంశమే. అయితే వీటి పైన ప్రజల ఫోకస్ పడకుండా రేవంత్ సర్కార్ ను తమదైన శైలిలో టార్గెట్ చేస్తున్నారు కేటీఆర్, హరీష్ రావులు. కేటీఆర్, హరీష్ రావు చేసే వ్యాఖ్యలను తిప్పి కొట్టడంలో రేవంత్ క్యాబినెట్ మంత్రులు ఫెయిల్ అవుతున్నారు.

బీఆర్ఎస్ కు చెక్ పెట్టేలా ప్లాన్ చేసిన రేవంత్

ఇక ఈ క్రమంలోనే రాష్ట్రంలో బీఆర్ఎస్ దూకుడుకు చెక్ పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లుగా దానికోసం ఒక ప్లాన్ కూడా రెడీ చేసినట్టుగా సమాచారం. రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ కు తిరిగి వచ్చిన వెంటనే మరొకమారు కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఉంటాయని, ఈ చేరికలతో బిఆర్ఎస్ నేతలకు షాక్ ఇవ్వాలని రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం.

కాంగ్రెస్ లో చేరనున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

ఇప్పటికే కాంగ్రెస్ కు దగ్గరగా ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంతనాలు జరుపుతున్నారని, రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ లో అడుగు పెట్టగానే వరుసగా ఎమ్మెల్యేల చేరికలు కాంగ్రెస్ పార్టీలో ఉంటాయని చెబుతున్నారు. గతంలో రేవంత్ రెడ్డి తో కలిసి పని చేసిన నాయకులు పార్టీ మారబోతున్నారని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పార్టీ మారే నాయకులతో ఇప్పటికే చర్చలు పూర్తయ్యాయని చెబుతున్నారు.

రేవంత్ హైదరాబాద్ రాగానే ప్లాన్ అమలు

ఇందులో ఒక మాజీ మంత్రి కూడా ఉన్నట్టుగా ప్రచారం జరుగుతున్న వేళ చివరి నిమిషం వరకు సస్పెన్షన్ కొనసాగించే అవకాశం ఉన్నట్టు సమాచారం. సీఎం రేవంత్ హైదరాబాద్ రాగానే రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చిన రేవంత్ రెడ్డిని అభినందిస్తూ వరుసగా హడావిడి చేయాలని ప్లాన్ చేసిన కాంగ్రెస్ నాయకులు ఇదే సమయంలో రేవంత్ ప్లాన్ లో భాగంగా బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ ఇవ్వాలని కూడా నిర్ణయించినట్టు తెలుస్తుంది.

కేసీఆర్ కు చెక్ పెట్టనున్న రేవంత్

గ్రేటర్ హైదరాబాద్ నుండి ముగ్గురు ఎమ్మెల్యేలను రోజుకు ఒక్కొక్కరు చొప్పున పార్టీలో చేర్చుకోపోతున్నట్టు ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ లో చర్చ జరుగుతుంది. తమపై మాటల దాటిన పెంచిన బీఆర్ఎస్ నేతలకు, అధినేత కేసీఆర్ కు చెక్ పెట్టే బిగ్ ప్లాన్ లో రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. మరి ఇది ఏ మేరకు వర్క్ అవుట్ అవుతుందో వేచి చూడాలి.

ఏపీలో చర్చ మొదలైంది
మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘాటు విమర్శలు సంధించారు. కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో మోసమే కనిపిస్తోందని వైఎస్ జగన్ అన్నారు. అధికారంలోకి రావడానికి చంద్రబాబు ప్రజలకు ఎన్నో ఆశలు చూపించారని, సూపర్ 6 పేరుతో మోసగించాడని విమర్శించారు. అందలం ఎక్కాక ప్రజలను ఇప్పుడు హామీలను అమలు చేయలేమంటూ చేతులెత్తేశాడని ధ్వజమెత్తారు. మాడుగుల నియోజకవర్గ ఎంపీటీసీలు, జడ్పీటీసీలతో తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఎన్ని ఆర్థిక సంక్షోభ పరిస్థితులు తలెత్తినప్పటికీ.. తమ ప్రభుత్వం ఎలాంటి సాకులు చూపలేదని వైఎస్ జగన్ గుర్తు చేశారు. మాట తప్పుకుండా మేనిఫెస్టోనే అమలు చేశామని పేర్కొన్నారు. మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లా భావించామని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటకోసం కట్టుబడి పనిచేశామని, ప్రతి ఇంటికీ మంచి చేశామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆ మంచే శ్రీరామ రక్ష అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు చేస్తోన్న మోసాలు ప్రజల ఆగ్రహానికి దారితీస్తాయని పేర్కొన్నారు. వైఎస్ జగన్.. ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే ఇప్పటికే రైతు భరోసా, స్కూళ్లకు వెళ్తున్న ప్రతి పిల్లాడి తల్లులకు అమ్మ ఒడి, సున్నావడ్డీ, విద్యాదీవెన కింద ఫీజురియింబర్స్ మెంట్, వసతి దీవెన, మత్స్యకార భరోసా, వాహన

మిత్ర, నేతన్న నేస్తం.. వంటి పథకాల కింద నిధులు లబ్దిదారులకు అందేవని, ఈ చర్చ ప్రజల్లో మొదలైందని జగన్ అన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు నెలాఖరు లోపలే వాటిని మంజూరు చేశామని జగన్ చెప్పారు. తమ ప్రభుత్వం లేకపోవడతో ఇవేమీ అమలు కావట్లేదని, ఇంటికే వచ్చి పథకాలు అందించే పరిస్థితి లేదని అన్నారు. జన్మభూమి కమిటీలు చుట్టూ, తెలుగుదేశం నాయకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. స్కూళ్లల్లో టోఫెల్ పీరియడ్‌ను ఎత్తేశారని జగన్ అన్నారు. విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోన్నారంటూ ధ్వజమెత్తారు. విద్యాకానుక పంపిణీ అస్తవ్యస్తమైందని, ట్యాబులు కూడా ఇస్తారన్న నమ్మకం లేదని చెప్పారు. మధ్యాహ్న భోజనంలో ప్రతిరోజూ ఒక మెనూ కూడా ఏ మాత్రం అమలు కావట్లేదని పేర్కొన్నారు. ఇంగ్లిషు మీడియం చదువులు అటకెక్కే పరిస్థితి నెలకొందని, ఆరోగ్య శ్రీ కింద ఒక్కపైసా ఇవ్వట్లేదని, ఇప్పటికే 1,600 కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాయని జగన్ అన్నారు. శాంతిభద్రతలు పూర్తిగా దిగజారిపోయాయని, రెడ్‌బుక్ పాలన నడుస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కక్ష తీర్చుకునే వారిని చంద్రబాబు మరింత పోత్సహిస్తోన్నారంటూ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం చేస్తోన్న మోసాలన్నింటినీ ప్రజల్లో చూస్తోన్నారని, వారిలో ఆగ్రహం మొదలవుతోందని జగన్ అన్నారు. మళ్లీ వైఎస్ఆర్సీపీ ఘన విజయాన్ని సాధిస్తుందనే ధీమాను వ్యక్తం చేశారాయన. ఈ అయిదు సంవత్సరాల్లో పార్టీ నాయకులను వేధింపులకు గురి చేస్తారని, ఎంతగానో కష్టపెడతారని మండిపడ్డారు. 16 నెలలు జైలు శిక్షే దీనికి నిదర్శనమని చెప్పారు.

ఏపీలో మహిళలకు మరో పథకాన్ని ప్రారంభిస్తున్న చంద్రబాబు
మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాలుగోసారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మాత్రం అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూడా సమాన ప్రాధాన్యతనిస్తున్నారు. గత పది సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు ప్రజలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపాయి. దీంతో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా సంక్షేమ పథకాలను కొనసాగించక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే ఏపీలో పలు పథకాలను ప్రవేశపెడుతున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం తాజాగా మహిళలకు మరో పథకాన్ని తీసుకొచ్చింది.

ఉత్తమమైన విధానాన్ని ప్రవేశపెట్టాలి :- వైద్య, ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు 2014-19 మధ్య కాలంలో తమ ప్రభుత్వం అమలు చేసిన ఉత్తమమైన విధానాలను తిరిగి ప్రవేశపెట్టాలన్నారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు కొన్ని సూచనలు చేశారు. ఎన్టీఆర్ బేబీ కిట్లను తల్లులకు అందించాలని చంద్రబాబు ఆదేశాలు జారీచేశారు. 2016లో తెలుగుదేశం ప్రభుత్వం ఎన్టీఆర్ బేబీ కిట్లను ప్రారంభించిందని, మహిళలు ప్రసవమైన తర్వాత పుట్టిన పిల్లలకు ఎటువంటి ఇన్ ఫెక్షన్ సోకుండా ఉండేందుకు బేబీకిట్లను అందజేసింది. ఇందులో చేతులు శుభ్రం చేసుకునే లిక్విడ్, దోమతెర గొడుగు, న్యాప్ కిన్లు, చిన్న పరుపు, బేబీ సోప్ ను కిట్ల రూపంలో బాలింతలకు అందించేవారు. వైసీపీ కొన్నాళ్లు అమలుచేసి ఈ పథకానికి తర్వాత స్వస్తి చెప్పింది.

తానే నేరుగా సందర్శిస్తా :- ఫీడర్ అంబులెన్స్ కు, సాధారణ అంబులెన్స్ కు మధ్య అనుసంధానం పెంచాలని, ఆసుపత్రుల్లో రోగులకు నాణ్యమైన బెడ్ షీట్లు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. నియోజకవర్గ స్థాయిలో పీపీపీ విధానంలో ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు పీపీపీ ఆసుపత్రులను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తామన్నారు. ఏపీలోని అన్ని ఆసుపత్రుల పనితీరు దేశంలోని అన్ని రాష్ట్రాలకన్నా ముందుండాలన్నారు. ఫీడర్ అంబులెన్స్ లు వెళ్లగలిగినప్పటికీ ఆ ప్రాంతాలకు తీసుకువెళ్లకుండా నిర్లక్ష్యం వహిస్తే తానే ఆ ప్రాంతాలను సందర్శిస్తానన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర నుంచి
మేల్కొన్నందుకు సంతోషం: కేటీఆర్

హైదరాబాద్ :రాష్ట్రంలో గురుకులాల పనితీరు, పరిశుభ్రతపై పార్టీ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటనతో ప్రభుత్వంలో చలనం వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వ యంత్రాంగం ప్రభుత్వ హాస్టళ్ల బాటపట్టింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల హాస్టల్‌కు వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందిస్తూ.. గురుకుల స్కూళ్ల సమస్యలపై మొద్దు నిద్రలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. 8నెలల్లో కలుషిత ఆహారంతో 500 మంది విద్యార్థులు ఆస్పత్రి పాలయ్యారు. నిన్న బీబీపేట పాఠశాలలో 24 మంది విద్యార్థులు అస్వస్థతకు లోనయ్యారు. ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన భోజన వసతి కల్పించాలి. పాఠశాలల్లో వసతులు, సమస్యలను పరిష్కరించాలని కేటీఆర్ కోరారు. కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1000కు పైగా గురుకులాల్లో ప్రాణనష్టం జరగకుండా.. ఆహార నాణ్యతను మెరుగుపరిచేందుకు డిప్యూటీ సీఎం, ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నానని కేటీఆర్

అవయవ దానం చేసిన దగడ్ ప్రేమ్

అనంతపూర్ (గౌతమ్ న్యూస్): అనంతపూర్ జిల్లాలో రాయదుర్గం మండలంలో అవయవ దాన దినోత్సవం సందర్భంగా తన అవయవాలు దానం చేస్తూ రిజిస్ట్రేషన్ చేసిన సోషల్ సర్వీసర్ దగ్గడ్ ప్రేమ్ పునర్జన్మంటే మళ్ళీ పుట్టడం కాదు అవయవాలు దానం చేయడం నేను చనిపోయిన కూడా నా అవయవాలు మట్టిలో కలవడం ఇష్టం లేక ఇంకో మనిషి దేహంలో బతకాలి అని ప్రేమ్ తెలియజేశారు. అలాగే యువత అందరూ కూడా అవయవ దానానికి ముందుకు రావాలని కోరారు అవయవ దానం చేసిన ప్రతి వ్యక్తికి ప్రభుత్వ లంచనాలతో అంతక్రియలు నిర్వహిస్తారని ప్రభుత్వం ఆదేశాలు అందించింది అవయవ దానం చేయండి ప్రాణదాతలు కండి రాబోయే రోజుల్లో అవయవ దానం పై మరెన్నో కార్యక్రమాలు చేసి యువతను పెద్ద ఎత్తున ముందుకు తీసుకొస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దగ్గడ్ సేవా ట్రస్ట్ టీమ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

చలో మానుకోట జిల్లా సదస్సును

విజయవంతం చేయండి కరపత్రం ఆవిష్కరణ చేసిన

కేసముద్రం మండల అధ్యక్షులు భూక్య సుమన్ నాయక్

మానుకోట జిల్లా/కేసముద్రం(గౌతమ్ న్యూస్): సేవాలాల్ సేన మానుకోట జిల్లా సదస్సు కరపత్ర ఆవిష్కరణ సేవాలాల్ సేన కేసముద్రం మండల అధ్యక్షులు భూక్య సుమన్ నాయక్. మంగళవారం మానుకోట జిల్లా కేసముద్రం మండలం వెంకటగిరి గ్రామంలో సేవాలాల్ సేన కేసముద్రం మండల అధ్యక్షులు భూక్యా సుమన్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆగస్టు 18న ఉదయం 10 గంటలకు పేరాల లక్ష్మీకట్టయ్య ఫంక్షన్ హాల్ నందు జరిగే సేవాలాల్ సేన జిల్లా సదస్సుకు ముఖ్యఅతిథిగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్ విచ్చేస్తున్నారు. నూతన జిల్లా కమిటీ ఎన్నిక కలదు కావున సేవలాల్ సేన జిల్లా మండల అనుబంధ సంఘాల నాయకులు, గిరిజన మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు అందరూ భారీ సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంగ యాకయ్య, మర్రి వెంకట్రావు, మారం మోహన్ రెడ్డి, గుగులోతు శ్రీను, భూక్య వినోద్, భూక్య ఆక్య, భూక్య లచ్చిరాం, గుగులోతు వెంకన్న, వాంకుడోత్ వీరన్న, కేసముద్రం మండల సేవాలాల్ సేన నాయకులు పాల్గొన్నారు.

బదిలీ పై వెళ్తున్న నర్సింగ్ అధికారికి గ్రామస్తుల సన్మానం



మెట్‌పల్లి(గౌతమ్ న్యూస్): మండలంలోని జగ్గాసాగర్ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత 18 సంవత్సరాల నుండి నర్సింగ్ అధికారిగా భాధ్యతలు నిర్వర్తిస్తున్న లింగాల పుష్పలత బదిలీ పై జగిత్యాల జిల్లా కేంద్రానికి వెళ్తున్న సందర్భంగా జగ్గాసాగర్ గ్రామ మాజీ ఎంపీటీసి పుల్ల జగన్ గౌడ్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేయడం జరిగింది వారు చేసిన సేవలు కొనియాడారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ అల్లాల అంజిత్ రెడ్డి మరియు గ్రామ నాయకులు డాకురి వెంకటేష్, ద్యావనపెల్లి సాగర్ మరియు సిబ్బంది డాక్టర్ నిఖిల, డాక్టర్ నితీషా, సీహెచ్ఓ లక్ష్మీ, సుజాత, శరణ్య, శ్వేత, వరప్రసాద్ మరియు హాస్పిటల్ సిబ్బంది మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఏం ఉషారాణిని సన్మానించిన

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కేంద్ర నాయకులు డి. శేషయ్య, వంగ వెంకట్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా భాధ్యతలు చేపట్టిన ఎం. ఉషారాణి ని ఈరోజు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు బొకే ఇచ్చి ఘనంగా సత్కరించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఒక ప్రకటనలో తెలిపింది. అంకిత భావంతో పనిచేస్తూ సింగరేణి కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారిని ఆదుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సలహాదారులు దమ్మాలపాటి శేషయ్య, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కేంద్ర ఆర్గనైసింగ్ కార్యదర్శి జి. వీరస్వామి, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి. రమణ మూర్తి, కార్పొరేట్ సహాయ కార్యదర్శి ఎస్. రాము, యూనియన్ ఆఫీసు బేరర్లు అనంత లక్ష్మి, జె. రమేశ్, రబ్బాని పాషా ప్రణయ్, కె. శ్రీనివాస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

తపాల శాఖ అందిస్తున్న సేవలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

టేకులపల్లి (గౌతమ్ న్యూస్): భారతప్రభుత్వం తపాలా శాఖ ఇల్లందు సబ్ డివిజన్ కు చెందిన టేకులపల్లి ఎస్ ఓ పోస్ట్ ఆఫీస్ పరిధిలో కొప్పురాయి గ్రామపంచాయతీలో డీసీడీపీ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పోస్ట్ ఆఫీస్ లో లభిస్తున్న అన్ని రకాల ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ సేవల గురించి పోస్టల్ ఇన్స్పెక్టర్ ఏ చిన్న యాకయ్య వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో తపాలా శాఖ గ్రామ ప్రజల కోసం , చిన్న మొత్తాల పొదుపు, సేవింగ్ అకౌంట్, పి పి ఎఫ్, టీడీ,రింకరింగ్ తో అధిక వడ్డీ ,గ్రామీణ తపాలా జీవిత భీమా(ఆర్ పి ఎల్ ఐ), ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రొఫెషనల్ డిగ్రీ ఉన్న వారు తపాలా జీవిత భీమా పథకం(పి ఎల్ ఐ) పొంచవచ్చు అని చెప్పారు. తక్కువ ప్రీమియం అధిక బోనస్ పొందవచ్చు అని తెలిపారు. ప్రమాద బీమా సంవత్సరానికి రూ.520 ప్రీమియం తో పది లక్షల భీమా, రూ.755 తో 15లక్షల భీమా పొందవచ్చు అని వారు తెలిపారు. ప్రతి తపాలా కార్యాలయాలలో ఈ పథకాలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎం ఓ ఎస్ లక్ష్మి నరసింహారావు, అబ్దుల్ , సత్యనారాయణ ,సెక్రటరీ సంజీవ్ , గౌతమి, తపాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వోద్యోగం

5 లక్షల రూపాయల ఆర్థిక సాయం కూడా.. బాధిత కుటుంబాలకు డిప్యూటీ సీఎం భట్టి భరోసా విద్యార్థుల తల్లిదండ్రులను ఓదార్చిన ఉప ముఖ్యమంత్రి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ పెద్దాపూర్ గురుకుల పాఠశాల ను మరింత అభివృద్ధి చేస్తాం

మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం తో పాటు వారి రక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి పెద్దాపూర్ గురుకుల పాఠశాలను మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి సందర్శించారు. ఇటీవల పాముకాటుతో మరణించిన విద్యార్థి పేరెంట్స్ తో పాటు అస్వస్థతకు మృతి చెందిన విద్యార్థి తల్లిదండ్రులను భట్టి విక్రమార్క పరామర్శించారు. బాధిత కుటుంబాలకు వారి రెసిడెన్స్ పరిధిలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఇతర విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. పాఠశాలలో ఉన్న వసతులు ఇతరత్రా మౌలిక సదుపాయాలను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇకపై ప్రతి గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో యాంటీ స్నేక్ వెనం, యాంటీ రేబిస్ టీకాలతో పాటు పారా మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచుతామని స్పష్టం చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ప్రతి పాఠశాలను స్వచ్ఛంగా ఉంచడంతోపాటు పాఠశాల ఆవరణలో పండ్ల మొక్కల పెంపకానికి చర్యలు చేపడతామన్నారు. ప్రతి ఎమ్మెల్యే తో పాటు కలెక్టర్ ప్రతి వారి పరిధిలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో నెలకు ఒక్కసారైనా భోజనం చేయాలని సూచించారు. పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు మృతి అత్యంత బాధాకరమని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగరావు,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో పాటు ఇతర అధికారులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఎర్రకోట ముస్తాబు!!

దేశ ప్రజల ఉద్దేశించి 11 వ సారీ ప్రధాని ప్రసంగం!! ఢిల్లీలో హై అలర్ట్!!

ఎర్రకోట వద్ద నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో మాట్లాడుతున్న ప్రధాని నరేంద్ర మోదీ

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ఆగస్టు 15 గురువారం దేశవ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవడానికి యావత్తు దేశ ప్రజలు సిద్ధమయ్యారు, ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట పైన జాతీయ జెండాను ఎగరవేసి దేశ ప్రజల ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 వ సారీ ప్రసంగించే అవకాశం లభించింది, గతంలో 11 సార్లు ఎర్రకోటపై జాతీయ జెండా ఎగరవేసి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించే అరుదైన అవకాశం అప్పటి మాజీ ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ దక్కింది ఆ తర్వాత స్థానంలో 11 సార్లు దేశ ప్రజలకు ఉద్దేశించి ప్రసంగించే అవకాశం నరేంద్ర మోడీకి దక్కడం విశేషం, బ్రిటిష్ పాలకొల్లు అంతమంది ఈ దేశాన్ని 200 సంవత్సరాల పాటు పరిపాలించిన బ్రిటిష్ పాలకులను గుండెలలో గూడుకట్టుకొని ఎందరో మహనీయులు పోరాటపరితంగా భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం లభించింది, ఆనాటి నుంచి ఇలాంటి వరకు దేశం ప్రపంచ దేశాలతో పోటీపడుతూ అభివృద్ధిలో ముందంజలో ఉన్నట్లు ప్రసంగాలకే పరిమితమవుతున్నారని దేశ ప్రజలు అంటున్నారు, ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఢిల్లీ ఎర్రకోట పరిసర ప్రాంతాలలో పదివేల మంది పోలీస్ పారా మిలిటరీ సిబ్బందితోపాటు ఆర్మీ , సిఆర్పిఎఫ్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్, బిఎస్ఎఫ్ బలగాలు ఇప్పటికే ఢిల్లీని చుట్టూ ముట్టాయి, ఎక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉగ్రవాదుల ముప్పు ఉన్న నేపథ్యంలో భద్రతను కట్టు దిట్టం చేశారు, ఢిల్లీ తోపాటు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదు నగరంలో కూడా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి నగరంలో పలుచోట్ల భారీ పోలీసు స్పందన బస్సులు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఈ రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి తెలంగాణకు రెండవ ముఖ్యమంత్రిగా అవకాశం రావడం

ఆయన ప్రసంగం కోసం ఈ రాష్ట్ర ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారు, తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలలో కళాశాలలో, ప్రభుత్వ కార్యాలయాలు, జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ కార్యాలయాలు, రంగురంగుల దిద్దిపాలతో మువ్వన్నెల జెండాలతో ముస్తాబయ్యాయి, స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు ఇక్కడ చూసిన భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు,

'చేతన ఫౌండేషన్' సేవా కార్యక్రమాలు అభినందనీయం

కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు. వంద మంది పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణి.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : 'చేతన ఫౌండేషన్' దశాబ్ద కాలంగా చేపడుతున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని రేగళ్ల గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వందమంది పాఠశాల పిల్లలకు రూ.25వేల విలువచేసే స్కూల్ బ్యాగులను కూనంనేని చేతులమీదుగా మంగళవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని, వీరిని ఆదర్శనంగా తీసుకొని గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు స్వచ్ఛంద సేవాసంస్థలు, ఆర్థిక స్తోమత ఉన్న వ్యక్తులు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వ సేవలు మారుమూల పల్లెలకు చేరే పరిస్థితి లేనప్పుడు సేవాసంస్థలు తోడ్పాటు ఒకింత ఆసరాగా నిలుస్తుందన్నారు. చేతన ఫౌండేషన్ సేవలను మరింతగా విస్తరించాలని, అందుకు సహరిస్తామని తెలిపారు. పదేళ్లుగా వరదాబాదుతులకు, వికలాంగులకు, పేద విద్యార్థులకు సహాయం అందించడంతోపాటు ఉచిత వైద్య శిబిరాలు, స్వయం ఉపాధికి సంహారం అందిస్తూ చేతన సంస్థ తమ సేవలకు కొనసాగిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు దీటి లక్ష్మీపతి, దారా శ్రీను, కోడి లింగయ్య, కుంజా రాంబాబు, సేవాసంస్థ ఆర్గనైజర్లు ఎస్ కె రషీద్, రూప్లా నాయక్, రవి కుమార్, దాతలు భూక్యా రాంబాబు, దొబ్బల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గతంలో హాని కలిగించే కోనోకార్పస్ చెట్లు తొలగించాలని పలుమార్లు నిరసన తెలియజేసిన

కోర్టు నుండి మూడు కోట్ల జంక్షన్ వరకు డివైడర్లలో చెట్లు నాటే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 22, 36 వార్డు పరిధిలోని కోర్టు నుండి మూడు కోట్ల జంక్షన్ వరకు మంగళవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని స్వయంగా చెట్లు నాటారు. ఈ సందర్భంగా గతంలో ఉన్న కానో కార్పస్ మొక్కలు ప్రజల ఊపిరితిత్తులకు హాని కలిగించే చెట్లను తొలగించాలని పలుసార్లు నిరసనలు కూడా తెలపడం జరిగింది. కాని ఇన్ని రోజులు నుంచి ఎదురు చూస్తే ఈరోజు ఎట్టకేలకు చెట్లను తొలగించి వేరే చెట్లను నాటారు. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ చెట్లను నాటడం ప్రతి ఒక్క మనిషి మానవ ధర్మం అని, చెట్లు నాటడం వల్ల భవిష్యత్తు తరాలకు మంచి గాలి వచ్చి ఆరోగ్యంగా ఉంటారని, జీవితంలో ప్రతి ఒక్కరూ ఒక చెట్టు నాటాలని ధ్యేయంగా పెట్టుకోవాలని, ప్రజలందరూ ఈ వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాలను కాపాడుకోవాలని పిలిపించారు. ఈ చెట్లు నాటే కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చెట్ల కాంట్రాక్టర్ బుజ్జి వెంకన్న, మున్సిపల్ సిబ్బంది, క్రాంతి, గ్రీన్ టీం, పెరుగు కుమార్, తోట రాజకుమారి, రమేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

అమృత్ 2.0 లో భాగంగా భారీ బైక్ ర్యాలీ

28.43 కోట్లతో నీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేసిన

ఎంపీ పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్

మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అమృత్ 2.0 లో భాగంగా భారీ బైక్ ర్యాలీతో బయలుదేరి మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామాలకు 28.43 కోట్లతో నీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేసిన ఎంపీ పొరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్. ఈ కార్యక్రమంలో, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చంద్ రెడ్డి, మున్సిపాల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు ఎడ్ల వేణు, బుజ్జి వెంకన్న, పోతరాజు రాజు, భూక్య శీను, బానోత్ హరి సింగ్, మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, జనార్ధన్, బండి వెంకన్న, అధికారులు, యూత్ నాయకులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

సింగరేణి పీవీకే 5 ఇంక్లైన్ గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ నీ ఘనంగా సన్మానించిన

ఏఐటీయూసీ, గుర్తింపు సంఘం కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ నాయకులు.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం: సింగరేణి పీవీకే 5 ఇంక్లైన్ మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ బదిలీపై కార్పొరేట్ వెళ్తున్న వేళ ఈరోజు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమానికి గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటీయూసీ) ఫిట్ సెక్రెటరీ హుమాయున్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ జక్కుల గట్టయ్య , సెంట్రల్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ వీరస్వామి, వైస్ ప్రెసిడెంట్ రాములు, సందబోయిన శ్రీనివాస్, రాజేశ్వరరావు, పిట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ నాగేశ్వరరావు, ఏరియా వర్క్ షాప్ ఫిట్ సెక్రెటరీ మధు కృష్ణ, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ రాజేశ్వరరావు, బోయపాటి నాగేశ్వరరావు, ముఖ్య రమేష్, బి.వి రమణ, లక్ష్మణ్, ఈ అనిల్, ఈశ్వర్యయ్య, కుమార్ రావు, దేవ్ సింగ్, స్వదీప్, భాస్కర్, ఎస్ రమేష్, దాసరి శ్రీనివాస్, గంగారావు, సుభాష్, రఫీ, దివి రమణ, కే వాసు, భూపతి శ్రీనివాస్, కుమార్ కృష్ణ, వినోద్, బాబురావు, పాపయ్య, మహేందర్, కన్నయ్య, క్రాంతి, సుమన్, నారాయణ, మనీష్, విక్రమ్, సంజీవ్, సోమేశ్, వి సుమన్, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన

మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్

బలరాం నాయక్ కి శాలువాతో సత్కరించి స్వాగతం పలికిన ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్

మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ నియోజకవర్గ కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ పాల్గొని లబ్ధిదారులను చెక్కులను అందజేశారు. మహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన 103 మంది లబ్ధిదారులకు కోటి మూడు లక్షల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

మిట్టకంటి రాంరెడ్డి, ఎమ్మార్వో భగవాన్ రెడ్డి, ఆర్ ఐ, వార్డు కౌన్సిలర్లు పోతరాజు రాజు, భూక్య శీను, బానోత్ హరి సింగ్, బండి వెంకన్న, లాకవత్ పద్మ, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో పాఠశాల పిల్లలకు టీ షర్ట్స్, టై, బెల్టులు, టేబుల్ బుక్స్, బుక్స్, పలకలు పంపిణీ చేసిన

స్ఫూర్తి సేవ ట్రస్ట్ అధ్యక్షులు ఉపాధ్యాయులు రామసహాయం శ్రీధర్ రెడ్డి

మానుకోట జిల్లా ప్రతినిధి (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా కంబాలపల్లి ప్రాథమిక పాఠశాలలో స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ మహబూబాబాద్ వారిచే ఊచితంగా టీ షర్ట్స్, టై, బెల్టులు, టేబుల్ బుక్స్, బుక్స్, పలకలు 15,000 రూపాయలు విలువైన విద్యాసామాగ్రి పంపిణి చేయడం జరిగింది. ప్రధానోపాధ్యులు జి.లక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎస్.రమేష్ బాబు మాట్లాడుతూ స్ఫూర్తి ఎడ్యుకేషన్ సేవలు అబనందనీయం. స్ఫూర్తి అధ్యక్షులు ఉపాధ్యాయులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువే పేదపిల్లలకు సహాయం చేయడంలో తమ సంస్థ పని చేస్తుంది అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థుల అందరికి ఒకే డ్రెస్ కోడ్ ఉండే విధంగా టీ షర్ట్స్, టై, బెల్ట్ లు అందచేయడం జరింగిది అన్నారు. ఈ కార్యక్రమములో ప్రధానకార్యదర్శి మేకల కృష్ణయ్య, గౌరవ సభ్యులు ఎన్.ఉపేందర్ రెడ్డి, కంబాలపల్లి గ్రామ కార్యదర్శి మయూరి, ఉపాధ్యాయులు ఆవునూరి రవి, పిఈటీ వెంకటేశ్వర్లు, సువర్ణ, రాధిక, కవిత మరియు తల్లి తండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్ర అభివృద్ధికై మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరికబలరాం నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి, సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా కేంద్రంలోని ఎంపీ కార్యాలయంలో మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ తో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి మానుకోట సమగ్ర అభివృద్ధికై తమ వంతు కృషి చేయాలని ఎంపీ ని కోరడం జరిగింది. మరియు అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు ఉపాధి అవకాశాలు తదితర విషయాలను వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. వీటితోపాటు బయ్యారం ఉక్కు పరిశ్రమ, జిల్లాలోని పోడు భూములకు పట్టాలు, అంతర్గత రోడ్లు, గార్ల హై లెవెల్ బ్రిడ్జి, డోర్నకల్ రైల్వే జంక్షన్ అభివృద్ధి మరియు పేదలకు ప్రభుత్వ ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు మంజూరు చేయించాలని తదితర ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి సిపిఐ తమ వంతు ముఖ్య భూమిక పోషించిందని అన్నారు. నేను పార్లమెంట్ సభ్యుడిగా గెలవడానికి సిపిఐ శ్రేణుల శ్రమ, తోడ్పాటును అందించాయని కొనియాడారు. ఈ సందర్భంగా తమరు చెప్పిన సమస్యలన్నీ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. కలసిన వారిలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి, పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ ఉన్నారు.

ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం

ప్రభుత్వ వివక్షత వల్లే జర్నలిస్ట్ ఆత్మహత్య టిడబ్ల్యూజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ లక్ష్మణ్ నాయక్

మానుకోట జిల్లా/గూడూరు/(గౌతమ్ న్యూస్): వరంగల్ నగరంలో తొలివెలుగు జర్నలిస్టు యోగి రెడ్డి ఆత్మహత్య కు నిరసనగా గూడూరు మండలంలో టిడబ్ల్యూజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ యోగి రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. ఈ నిరసనలో ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో జర్నలిస్టుగా పనిచేస్తున్న యోగి రెడ్డి ఆత్మహత్య ప్రభుత్వ వివక్షత వల్లనే ఏర్పడింది అని అన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులను గుర్తించకుండా గాలికి వదిలేసింది. సమాజానికి నాలుగో స్తంభంగా పేరిందున మీడియా రంగంలో జర్నలిస్టులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారి ఆర్థిక స్థితిగతులను కనీసం కూడా గుర్తిస్తాలేరని, ఈ ప్రభుత్వంలో పని చేస్తున్న ప్రజాప్రతినిధులు తమ స్వార్థ ప్రయోజనాల కోసమే మీడియాను వాడుకుంటున్నారే తప్ప జర్నలిస్టుల స్థితికి గతులను గుర్తించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును చూస్తే జర్నలిస్టుల ఆర్థిక స్తోమత లేక ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఇకనైనా ప్రజా ప్రతినిధులు కావచ్చు, ప్రభుత్వ అధికారులు కావచ్చు, జర్నలిస్టులను ఆదుకోవాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపుని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక జర్నలిస్టు ఆత్మహత్య చేసుకుంటే తను కిరాయి ఉన్న ఇంటిలో తన శవం రావద్దంటూ ఆ ఇంటి యజమాని రానివ్వకపోవడం బాధాకరమైన విషయమని తోటి జర్నలిస్టులు ఏకమై ప్రెస్ క్లబ్ సహాయముతో దాన సంస్కారాలు చేసే దుస్థితి జర్నలిస్టులకు వచ్చింది. ఇదే తరుణంలో ఒక సాధారణ వ్యక్తి చనిపోతే అతనిని చూడటానికి స్థానిక ఎమ్మెల్యే ఎంపీలు మంత్రులు హుటాహుటిన పరామర్శించి సానుభూతి తెలుపుతున్నట్లు వివరంగా ఇస్తారే తప్ప ఒక జర్నలిస్టు చనిపోతే మాత్రం కనీసం పట్టించుకోకపోవడం బాధాకర విషయం. ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్న యువ జర్నలిస్టు యోగి రెడ్డి కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగంతో పాటు పది లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఏ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య నరసింహ నాయక్, ప్రచార కార్యదర్శి బోదరాజు, ఐజేయు మండల ప్రధాన కార్యదర్శి భూక్య మంగీలాల్, టిడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు భానోత్ నరసింహన్, ఈసం సురేష్, రేహమన్, గూడూరు మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులైన వారందరినీ అరెస్టు చేయాలి

ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర నేత కోట శివశంకర్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారణమైన సిఐ జితేందర్ రెడ్డిని నలుగురు కానిస్టేబుళ్లను వెంటనే అరెస్టు చేయాలి. ఈ కేసును ప్రత్యేక కేసుగా పరిగణించి నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్ ఢిల్లీలో ప్రత్యేక కోర్టు నిర్వహించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం మరియు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అతవాలే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కోటా శివశంకర్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులందరూ కేంద్ర సామాజిక సాధికారికత మంత్రి శ్రీ రాందాస్ అత్తవాలే ని హైదరాబాద్లో కలిసి వారి సమస్యనంత రాతపూర్వకంగా వివరించడం జరిగింది. శ్రీరాముల శ్రీనివాస్ భార్య కృష్ణవేణి తన బాధను వెలిబుచ్చుతూ మంత్రి తో తన భర్త ఉన్నతాధికారుల వేధింపుల వల్లనే చనిపోవడం జరిగిందని సీఐ ఒక నెలలోనే కావాలని కక్షగట్టి నాలుగు మెమోలు ఇవ్వడం జరిగిందని సీఐ మరియు అశ్వరావుపేట స్టేషన్ లో కానిస్టేబుల్ అందరూ ఒక గూడ పుటనిగా కలిసి మద్యం గంజాయి పేకాట తదితర కార్యకలాపాలను గుట్టుగా సాగించేవారు అని తన భర్త వాటిని వ్యతిరేకించినందుకు నా భర్త పై కక్షగట్టి ఇష్టం వచ్చినట్టు కులం పేరుతో తిట్టేవారని అదేవిధంగా సిఐ వేధింపులపై ఉన్నతాధికారులకి చెప్పిన ఎక్కడా కూడా పట్టించుకోలేదని డిఎస్పి కూడా అసలు పట్టించుకోలేదని నా భర్త చాలా మనోవేదన చెందుతూ ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని నా భర్త ఆత్మహత్యకు కారకులైన సిఐ జితేందర్ రెడ్డి ని నలుగురు కానిస్టేబుల్లు సన్యాసినాయుడు, శేఖర్ ,సుభాని, శివ నాగరాజు తదితరులు అందర్నీ ఇంతవరకు అరెస్టు చేయలేదని వారందరినీ వెంటనే అరెస్టు చేయాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో ఇంతవరకు మాకు నష్టపరిహారం అందలేదని నష్ట పరిహారం వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని మా కుటుంబానికి ఐదు కోట్ల నష్టపరిహారం అందించాలని నా చదువుకు త గట్టు గ్రూప్ 1 ఉద్యోగం ఇవ్వాలని మా కుటుంబాన్ని మొత్తం ఆదుకునే ఒక గాను ఒక కుమారుడు కానరాని లోకాలకు పోయినాడని శ్రీరాముల శ్రీనివాస్ గారి తల్లి మనోవేదన చెందుతూ మా కుటుంబాన్ని ఆదుకోవాలని కేంద్ర మంత్రి శ్రీ రాందాస్ అత్త వాలే ని విన్నవించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్ పి ఐ అతవాలే జిల్లా అధ్యక్షుడు కోటా శివశంకర్, కుల వివక్ష నిర్మూలన సమితి రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ రాజు మరియు శ్రీరాముల శ్రీనివాస్ భార్య కృష్ణవేణి, తల్లి రాజీరమ్మ , అక్క శంకరమ్మ ,అన్న రాము తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ టెక్నాలజీ ఎంతోఅవసరం!

విద్యార్థుల కోరిక మేరకు లాప్టాప్ అందజేసిన మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!

నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివంపేటమండలకేంద్రంలోనిపాంబండ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ కి ప్రముఖ సంఘ సేవకుడు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి 36,000 వేల విలువ చేసే ల్యాప్ టాప్ నుఅందజేశారు. అనంతరం జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు నేటి కాలంలో కంప్యూటర్ టెక్నాలజీ ఎంత అవసరమని అన్నారు. విద్యార్థుల కోరిక మేరకు లాప్టాప్ అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, ఉసిరిక పల్లి బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు కృష్ణారావు ,నవీన్ గౌడ్ , గోపాల్, కృష్ణ ,యాదగిరి, కుమ్మరి నర్సింలు, గుమ్ముల భాస్కర్, దుబ్బ శివులు ,కరుణాకర్ పెద్ద గోల శివులు , పి,శివులు ,స్కూల్ ప్రిన్సిపాల్ మోహన్ రావు, వామన్ శర్మ, శ్రీధర్ రావు వేణు గోపాల్ రెడ్డి చేన్న, జగదీష్. తదితరులు పాల్గొన్నారు.

టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీ లు

మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీ లు డ్రంక్ - డ్రైవ్ టెస్టులను నిర్వహించారు. పట్టణములోని నర్సంపేట బైపాస్ రోడ్ లో ఈ తనికి లు నిర్వహించారు. తనికీలలో సరైన అనుమతి పత్రాలులేని వాహన దారులకు జరిమానాలు విధించారు. వాహణదారులందరు విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడపకూడదని, వాహనదారులకు వాహనాలను అధిక వేగంతో నడపాకూడదని వాహనదారులకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. పట్టణ సీఐ పెండ్యాల దేవేందర్, ఈ తనిఖీలో పట్టణ ఎస్ఐ చల్ల అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం. ఆవుల రాజిరెడ్డి!!

నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివ్వంపేట మండల కేంద్రంలోని పిలుట్ల గ్రామంలో కొత్తపేట గ్రామానికి చెందిన మహిపాల్ రెడ్డి కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ , మండల నాయకులు పులిమామిడి నవీన్ గుప్త ,బండారి గంగాధర్ , బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్ , మంతూరి రమేష్ గౌడ్ , శ్రీనివాస్ గౌడ్ రాఘవ రెడ్డి , సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి

బయ్యారం,(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట సింగారం 2 కాలనీకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు తీవ్ర అనారోగ్యంతో మృతి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గంగావత్ రాజన్న (42) కొత్తపేట ఏం పి పి స్కూలో ఎస్జిటి టీచర్ గా విధులు నిర్వ హిస్తున్నాడు. గత మూడు రోజులుగా అనారోగ్యం గా ఉండటంతో మహబూబాబాద్ తరలించగా వైద్యులు ఖమ్మం రిఫర్ చేయగా వైద్యుల సూచన మేరకు ఖమ్మం తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందారు. తన మృతి వల్ల కుటుంబంలో,కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తన మృతి పట్ల తోటి ఉపాధ్యాయులు,గ్రామంలోని పెద్దలు వారికి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంపికైన ఉత్తమ కార్మికులు

సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం: 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భముగా కొత్తగూడెం ఏరియాలో ఎంపిక అయిన ఉత్తమ సింగరేణియన్ మరియు ఉత్తమ కార్మికులు వీరే 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియాకు గాను ఉత్తమ సింగరేణియన్ గా అయినవేల్లి శ్రీనివాసరావు, ఫిట్టర్, కిష్టారం ఓసి మరియు ఉత్తమ కార్మికులుగా 1) పాటర్లపాటి విజయ్ భాస్కర్, ఫిట్టర్, పద్మావతిఖని, 2) కున్సోత్ రామచందర్, కోల్ కట్టర్, పద్మావతిఖని, 3) జి. బాలసుబ్రమణ్యం, ఎలక్ట్రీషియన్, జేవిఆర్ ఓసి, 4) ఎం. వెంకటేశ్వర్ చారి, ఈపి ఆపరేటర్, జేవిఆర్ ఓసి, 5) బొక్క శ్రీనివాస్, ఈపి ఆపరేటర్, కిష్టారం ఓసి 6) ఆవునూరు రాజేశ్వరరావు, జనరల్ మజ్దూర్, కిష్టారం ఓసి, 7) ఎం. సురేందర్, కన్వేయర్ ఆపరేటర్, ఆర్.సి.హెచ్.పి 8) ఎరవెల్లి నగేష్ జనరల్ మజ్దూర్, జేవిఆర్ సిహెచ్పి ఎంపిక చేయడం జరిగింది. వీరిలో ఉత్తమ సింగరేణియన్ గా ఎంపిక అయిన అయినవేల్లి శ్రీనివాసరావు, ఫిట్టర్ కి సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ ఫంక్షన్ లో జరుగు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో సింగరేణి కాలరీస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ బలరాం చే సన్మానం జరుపబడును. అలాగే ఉత్తమ కార్మికులుగా ఎంపిక చేయబడిన వారికి 15.08.2024న రుద్రంపూర్ ప్రొ.జయశంకర్ గ్రౌండ్స్ నందు ఉదయం 09.00గంటలకు జరుగు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు చేతుల మీదుగా సన్మానం జరుగును.

గేదెల పెంపకం దారులు వాటి దొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

10వ వార్డు బర్మా క్యాంప్ ఏరియాలో బ్లీచింగ్ పౌడర్, దోమల మందు స్ప్రే చేస్తున్న దృశ్యం.

10 వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ మునిగడప పద్మ.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం (మున్సిపాలిటీ):విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలో భాగంగా 10వ వార్డు బర్మా క్యాంప్ ఏరియాలో గేదెల పెంపకం దారుల ,గొడ్ల కొట్టాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల మందు స్ప్రే చేయించడం జరిగిందని పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ తెలిపారు మంగళవారం బర్మా క్యాంపు ఏరియాలోని గేదెల పెంపకం దారుల కొట్టాలలో దోమల మందు స్ప్రే చేయించిన అనంతరం సానిటరీ ఇన్స్పెక్టర్ వీరభద్ర చారి వారికి తగు సూచనలు సూచించడం జరిగింది. ఎప్పటికప్పుడు శుభ్రంగా పేడను తీసి గేదెల నివాస ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా చుట్టు చుట్టుపక్కల ప్రాంత ప్రజలకి మన సహకరించినట్లు అవుతుందని ,లేకుంటే వీటి ద్వారా దోమలు పెరిగి విష జనాలు ప్రజలే ప్రమాదం ఉందని వారికి వివరించారు. రోజుకొక ఏరియాలో బ్లీచింగ్ పౌడర్ ,దోమల మందు పిచికారి చేయడం జరుగుతుందని వారు తెలిపారు. వీరితోపాటుగా నాయకులు మునగడప వెంకటేశ్వర్లు, శానిటరీ జవాన్ తాళ్ల రాజేష్ ,సిబ్బంది సందీప్, రాజయ్య, బాబా బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

చెంది ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం!!



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** శివంపేట మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చండి లో మంగళవారం నాడు ఇటీవల బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు విజేందర్ రెడ్డి మరియు పదోన్నతి పై వెళ్లిన శాస్త్రుల వామన శర్మ , హేమలత మేడం కు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వారి సేవలను తోటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు కొనియాడారు. అనంతరం వారిని పుచ్చగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కోట సురేందర్, సీనియర్ ఉపాధ్యాయులు దయానంద్ రెడ్డి, అరుణ, రోజ్ మేరీ ,సంతోష్ కుమార్ గుప్త, నూతనంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు వెంకటరామా రావు,గౌరీ శంకర్ శర్మ, శాబుద్దిన్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పుష్ప ,నారాయణ రావు,జీవ రత్నం , చెంది ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్నారు.

మాదిగల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించం

కుండ భానుచందర్ హెచ్చరిక!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** మాదిగల అంటే ఏంటో విశ్వరూపం చూపించిన సంగతి గుర్తుపెట్టుకోవాలని మేడ్చల్ జిల్లా గుడ్లం పోచంపల్లి మున్సిపాలిటీ ఎమ్మార్పీఎస్ యువ నాయకుడు కున్న భానుచందర్ ఈ సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి, ప్రతి విషయంలో అడుగడుగునా మాదిగలకు జరుగుతున్న అన్యాయాలను ఎవరైనా గుర్తించిన సంగతి బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు, 40 సంవత్సరాలు అన్ని రంగాల్లో వెనకాబడి పోతున్న మాదిగల పట్ల ఏ ఒక్క ప్రభుత్వం ఎందుకు న్యాయం చేయలేదని ఆయన ప్రశ్నించారు, కేంద్రంలో భారతీయ జనతా పార్టీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాదిగల పట్ల మందకృష్ణ ఉద్యమాలను గుర్తించి ఈరోజు సుప్రీంకోర్టులో మాదిగలకు అనుకూలంగా తీర్పు చెప్పి గత పాలకులకు మాదిగలను మోసం చేసిన ఇతర కులస్తులకు ఇది చెంపపెట్టు అన్నారు, ఇది వాసం కాదా దీనికి సమాధానం చెప్పాలి, అనవసరమైన రాజకీయాలు చేసుకుంటూ తొత్తులుగా బానిసలుగా దళితుల ఆత్మగౌరవాణి తాకట్టు పెట్టిన దళిత సంఘాలను ఆయన ప్రశ్నించారు, ఎస్సీ వర్గీకరణలో ఏ బి సి డి వర్గీకరణ జరగాలని మందకృష్ణ చేస్తున్న పోరాటాలకు ఎస్సీ లోని కొన్ని కులాలు అడ్డుకుంటూ కాలయాపన చేసిన సంగతి నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు, అందుకే ఇప్పుడైనా న్యాయం జరుగుతుంది న్యాయ వ్యవస్థ పట్ల నమ్మకం ఉందని సంగతి. బయటపడిందని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని కొంతమంది ఎస్సీ వర్గీకరణ అడ్డుకోవడానికి చేస్తున్న కుట్రలు కుతంత్రాలను ఆయన తిప్పి కొట్టారు, ఎన్ని ఉద్యమాలు చేసినా సుప్రీంకోర్టులో వెళ్ళినా కూడా న్యాయం జరగదు అది గుర్తుపెట్టుకుని మౌనంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు,తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వచ్చేది మాదిగల రాజ్యం భారతీయ జనతా పార్టీ నేతత్వంలో మాదిగల జీవితాలు మారక తప్పదని ఆయన ఈ సందర్భంగా అన్నారు, ఇది మామూలు విషయం కాదు ఎన్నో సంవత్సరాల కాలం నుంచి పెండింగ్లో ఉన్న విషయాన్ని మందకృష్ణ చేసిన ఉద్యమాల ఫలితంగానే మాదిగలకు ఫలితం దక్కింది అంటూ భానుచందర్ చెప్పగానే చెప్పారు,

పెద్దపూర్ సంక్షేమ వసతి గృహంలో జరిగిన విద్యార్థి మృతి ఘటన చాలా బాధాకరం

చనిపోయిన విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయంతో పాటు కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం, ఇల్లు నిర్మించి ఇస్తాం.

తక్షణ మరమ్మతులు మరియు వసతుల కల్పనకు 50 లక్షల నిధుల మంజూరు

మెట్ పల్లి**(గౌతమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం,ప్రక్షాళన ఇప్పుడే మొదలైందని,ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదు కోరుట్ల నియోజకవర్గం పెద్దపూర్ గ్రామంలోని హాస్టల్ లో ఇటీవల 3గురు విధ్యార్థులు అస్వస్థత గురై కడుపు నొప్పితో బాధబడుతూ అందులో ఒక విద్యార్థి మృతి చెందగా మంగళవారం రోజున లిరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పెద్దాపూర్ వసతి గృహాన్ని పరిశీలించారు హాస్టల్లోని గదులను,వంట గదిని పరిశీలించి విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో,జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క గారు మీడియాతో మాట్లాడుతూ రెసిడెన్షియల్ స్కూల్స్ అభివృద్ధికి,వాటి పక్క భవనాల నిర్మాణాలకు సంబంధించిన అంచనాల నివేదికలను ఇవ్వాలని ఇటీవల జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందనీ,అట్టి ప్రక్రియ కొనసాగుతుండగా పెద్దపూర్ సంక్షేమ వసతి గృహంలో జరిగిన విద్యార్థి మృతి ఘటన చాలా బాధాకరమని,విషయం తెలిసిన వెంటనే అధికారుల నుండి వివరాలు తెలుసుకోవడం జరిగిందని,దానిలో భాగంగా ఈరోజు నేరుగా వసతి గృహాన్ని సందర్శించడం జరిగిందని,ఇప్పటికీ భవన నిర్మాణాలు అసంపూర్తిగానే ఉన్నాయని వాటి మరమ్మతులకు మరియు ఇతర వసతుల కల్పనకు 50 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నామని,మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయాన్ని,మరియు వారి కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాన్ని కల్పిస్తామని,ఇల్లు లేకపోతే ఇందిరమ్మ ఇళ్ల కింద వారికి ఇల్లు నిర్మించి ఇస్తమని,గత పది సంవత్సర కాలంలో గత ప్రభుత్వంలో విద్యరంగ అభివృద్ధికి ఖర్చు చేసింది కేవలం 839 కోట్ల రూపాయలు మాత్రమే అని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ ఒక్క సంవత్సరంలోనే 5 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేయాలని నిర్ణయించడం జరిగిందని,ప్రతి ఎమ్మెల్యే వారి వారి నియోజక వర్గంలో ఉన్న గురుకుల హాస్టల్లో బస చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కూడా ఇటీవల జరిగిన సమావేశంలో ఆదేశాలు ఇవ్వడం జరిగిందని,ప్రక్షాళన ఇప్పుడే మొదలైందని,ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని,ప్రతి హాస్టల్లో పార మెడికల్ స్టాఫ్,మెడిసిన్స్ అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటాం.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపే దశలో ఎవ్వరూ ఎటువంటి సలహాలు,సూచనలు ఇచ్చిన స్వీకరిస్తామని ఈ సంధర్భంగా తెలిపారు.

బెల్ట్ షాపుల్లో 24 గంటలు మద్యం అమ్మకాలు-అధికారుల పర్యవేక్షణ కరువు

వైన్ షాప్ లో మద్యం నిత్యం బెల్టు షాపులకు సరఫర.

ఎనీ టైం గ్రామాల్లో బెల్టులో మద్యం అమ్మకాలు.

బయ్యారం**(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని బెల్ట్ షాపులలో 24 గంటలు మద్యం అమ్ముతున్నారు.సంబంధిత అధికారులు పర్యవేక్షణ కరువైంది.. మూడు వైన్ షాపులకు ఆబ్కారి శాఖకు టైం బాండ్ ఉంది.ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 9 గంటలకు వరకే అమ్మకాలు ,అదే మద్యం బెల్టు షాపులలో ఎనీ టైం మద్యం వినియోగదారులకు ఎ రకం మద్యంఅయినా ఎక్కువ రేట్లకు లభ్యం , వైన్ లలో మద్యంను వేళ పాల లేకుండా గ్రామంలో ఉదయం 6 గంటలకు పాల వాడు వస్తారో లేదో తెలియదుకాని, వైన్ సిండికేట్ మద్యం ఆటోలలో బెల్టు షాపుల ముందు ప్రత్రక్షంగా కనపడుతాయి.ఈ విషయం అందరికీ తెలిసిన విషయమే,వైన్ షాపులలో లేని మద్యం, ఆటోలలో అన్నీ గ్రామలకి అన్ని వేళల అన్నీ రకాల మద్యం రవాణా అవుతున్నా అందరికి తెలిసినా తెలియన్నట్లు నటిస్థున్నారు .ఎవరి లాభం వారిదే ,అన్ని నిబంధనలు పాటించాలని అధికారులకు తెలిసినా ప్రభుత్వనికి ఆధాయం వస్థుందని, మధ్య పానంతో ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు. ఎవరు ఏమై పోతేనేం రాష్ట్ర ఖజానాకు లిక్కర్ ద్వారా కోట్ల రూపాయలు వచ్చేలా వారి టార్గెట్. గ్రామంలో గుడుంబా వినియోగిస్థే రోగాల బారిన పడుతారు.అదే వైన్ లలో ,బెల్టులలో మద్యం వినియోగిస్థే వారి ప్రాణాలు పోవా అంటే రెండింటి మద్యం వినియోగదారుల జీవితాలు మధ్యలోనే హరి ,గుడుంబా కట్టడి చేసే అధికారులు వైన్ షాపుల సిండికేట్ మద్యం వ్యాపారం చేస్థే చర్యలు మాత్రం శూన్యం ,వైన్ షాప్ని ర్వహకులకు ప్రజాప్రతినిధులు ,రాజకీయ ,సంబందిత శాఖ అధికారులు సపోర్ట్ తో ఏ చర్యలు లేకుండా షాపులు నడిపించుకుంటున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. గ్రామాల్లో అవగహాన కార్యక్రమాలు పెట్టి గుడుంబ రహితంగా గ్రామాలను తీర్చిదిద్దుతామని ప్రజల సహకారం అవసరం అని నీతులు వల్లె వేస్థారు.అదే వైన్ సిండికేట్ అయి మద్యం దందా నడుస్థుంటే..మీ చర్యలు ఏవి సార్ అంటే అది మాత్రం ప్రభుత్వం పాలసీ అంటారు. ప్రజలు ,స్థానికులు తిరుగబడనంత వరకు బలంవంతుడిని బలహీనులు ఏమి చేయలేరు.ఇప్పటికైనా బయ్యారం మద్యం సిండికేట్ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మందకృష్ణకు ఘన సన్మానం కదం తొక్కిన మాదిగలు!

తెలంగాణలో రాబోయేది మాదిగల రాజ్యం!!

ఎమ్మార్పీఎస్ నాయకుడు భానుచందర్ వెల్లడి

నాగర్ కర్నూల్ వనపర్తి (బ్యూరో)**(గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మాదిగల ముద్దుబిడ్డ దళిత రిజర్వేషన్ పోరాట నాయకుడు మందకృష్ణ మాదిగ ఢిల్లీ నుంచి హైదరాబాద్కు చేరుకున్న సందర్భంలో యావత్ తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ బుద్ధి బిడ్డలు ఘన స్వాగత పలికారు, ఇందులో ప్రధానంగా మేడ్చల్ జిల్లా గుడ్లమ్ పోచంపల్లి ఎంఆర్పిఎస్ యువ నాయకుడు కుండ భానుచందర్ మాట్లాడుతూ 30

సంవత్సరాల కాలం పాటు మాదిగలు అనేక రంగాలలో వెనకబడిపోయారని రిజర్వేషన్ ఫలాలు దక్కకుండా ఉద్యోగంగా రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా, విద్యా పరంగా వెనకబడిపోయిన సందర్భాలు ఉన్న నేపథ్యంలో మందకృష్ణ మాదిగ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించి అంచలంచెలుగా పోరాటాలు చేస్తూ ఈరోజు

మాదిగలకు న్యాయం చేశాడని భానుచందర్ అన్నారు, అంతేకాక గతంలో ఎస్సీ వర్గీకరణ కంటే ముందు ఇతర కులాలు ఉద్యోగ పరంగా రాజకీయంగా పదవులు ఆశించి పబ్బం గడుపుకున్న సంగతి ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు, దేశ రాజధానిలో మందకృష్ణ మాదిగ గత కొన్ని నెలలపాటు మాదిగల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి ఒప్పించి ఆయన చేసిన పోరాట ఫలితం వల్లనే

ఈరోజు మాదిగలకు దక్కిందని ఈ సందర్భంగా అన్నారు, ఢిల్లీ నుంచి బయలుదేరాం మందకృష్ణకు హైదరాబాద్ నగరంలో విమానాశ్రయం నుంచి మొదలుకుంటే హైదరాబాదులో ఎక్కడ చూసినా మాదిగలు నీరాజనాలు పలుకుతూ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుంచి కొన్ని లక్షల మంది విమానాశ్రయం చేరుకున్నారు, మందకృష్ణ మాదిగ మామూలు వ్యక్తి కాదు, ఒక ఆదిశక్తి అనే విషయాన్ని ఇప్పటికైనా గమనించాలని గతంలో కోల్పోయిన రిజర్వేషన్ అని రంగాల్లో మాదిగలు వెనుకబడి పోయారని గుడ్ల పోచంపల్లి మున్సిపాలిటీలోని యువ నాయకుడు కుండా భానుచందర్ ఉండబద్దలు కొట్టారు,మందకృష్ణ గురించి ఈ రాష్ట్రంలో ఏ ఒక్క పార్టీ కూడా తప్పుడు ప్రచారాలు చేయకుండా రిజర్వేషన్లను వర్గీకరణ అడ్డుకోవడానికి మద్దతు ఇస్తే మాదిగలు చెప్పుల దండ మెడ కేక తప్పదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు, 30 40 సంవత్సరాల కాలం పాటు మాదిగలు అవమానం భరిస్తూ నష్టపోయినప్పుడు లేని కొంతమంది రిజర్వేషన్ల పైన వర్గీకరణ పైన కోర్టులో కేసులు వేసి

అడ్డుకుంటామని రాజకీయాల కోసం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని కుండా భానుచందర్ ఈ సందర్భంగా తిప్పి కొట్టారు, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని మందకృష్ణ మాదిగ ఉద్యమాలకు ప్రతి ఒక్క దళితులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు, స్వార్థం కోసం ఉద్యోగాల కోసం పనిచేస్తున్న ఎస్సీ లోని కొన్ని కులాలు లబ్ధి పొందిన సంగతి సుప్రీంకోర్టు స్వయంగా తీర్పు చెప్పింది, ఆ తీర్పుకు కట్టబడి ప్రతి ఒక్కరు మందకృష్ణ మాదిగ ఉద్యమాలకు సహకరించి ఆయన వెంట నడవాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు, మందకృష్ణ మాదిగ ఢిల్లీ నుంచి హైదరాబాద్కు వచ్చిన సందర్భంగా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాదిగలు భారీ ఎత్తున తరలివచ్చినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు,

బయ్యారం మండలంలో జిల్లా కలెక్టర్ అకస్మితంగా తనిఖీలు

బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బయ్యారం మండలంలో సుడిగాలి పర్యటన చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, నామాలపాడు ఏకలవ్య హైస్కూల్ (హాస్టల్) తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు డైనింగ్ హాల్, కిచెన్, క్లాస్ రూమ్స్ ,గ్రౌండ్, లను చూసి పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా సౌకర్యాలు కల్పించాలని రుచికరమైన భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు, గంధంపల్లి, బయ్యారం, ఇరుసులపురం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకుంటున్న చర్యల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, ఆరోగ్య కేంద్రం పరిధిలో గ్రామాలలో ఏ ఎన్ ఎం, ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించి విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తెలుపుతూ మాత్రలు

అందించాలని సూచించారు, ఫైలేరియా (ఏండిఏ) బోదకాలు నివారణ కార్యక్రమం విస్తృతంగా నిర్వహించాలని పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, షెడ్యూలు ప్రకారం కార్యక్రమం నిర్వహించుటకు సంబంధిత వైద్య సిబ్బందిని ఆదేశించారు, ఆరోగ్య కేంద్రంలో నిత్యం వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు, సిబ్బంది హాజరు వివరాలు, మందుల స్టాక్ వివరాలను, ఓపి, ఐపి రిజిస్టర్, తనిఖీ చేశారు, ఈ తనిఖీల్లో ఆయన వెంట స్థానిక తహసిల్దార్ విజయ, ఎంపీడీవో దైవదినం, ఆర్ సి ఓ హరి సింగ్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సాగర్, కళావతి, రజిత, పవన్ సంబంధిత వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

మల్లికాంబ మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో కొత్త బట్టల పంపిణీ

హనుమకొండ (గౌతమ్ న్యూస్): హనుమకొండలోని మల్లికాంబ మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు డాక్టర్ అనిత రెడ్డి కొత్త బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనిత రెడ్డి మాట్లాడుతూ.. దివ్యంగుల సేవ విశ్వ మానవ సేవ అని అన్నారు

ప్రయాణికుడి ప్రాణాలు కాపాడిన డ్రైవర్ ను సన్మానించిన ఆర్టీసీ ఎండీ

హనుమకొండ (గౌతమ్ న్యూస్): బస్సులో పిట్స్ వచ్చిన ప్రయాణికుడిని ఆసుపత్రిలో చేర్పించి ప్రాణాలు కాపాడిన డ్రైవర్ వెంకన్నను ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సన్మానించారు. ఆపద సమయంలో అమూల్యమైన సేవా తర్పరత ను ఆర్టిసి సిబ్బంది చాటుతున్నారన్నారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు ఆపద సమయంలో తాము ఉన్నమని భరోసా కల్పిస్తున్నారని ఆయన ట్వీట్ చేశారు.

ఎల్కతుర్తి సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల కళాశాలలను సందర్శించిన జిల్లా కలెక్టర్

హనుమకొండ (గౌతమ్ న్యూస్): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాలలను మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు.

బగలాముఖీ శక్తిపీఠంలో అమ్మవారికి మహాపూజలు

బగలాముఖీ ట్రస్ట్ పౌండర్ చైర్మన్, అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

పీతవర్ణ వస్త్రాలు, పీతవర్ణ పుష్పాలతో అమ్మవారికి విశేష అలంకరణ

రుద్రయామల బగలా అష్టోత్తర నామర్చనలతో అమ్మవారికి హరిద్రార్చన



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): దేశంలోనే ఎక్కడ లేని విదంగా ప్రపంచంలో ఎక్కడ లేని విదంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో దాతల సహకారంతో బగలాముఖీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమై, ప్రతి నిత్యం భక్తులకు దర్శనమిస్తున్న శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ అమ్మవారికి ప్రీతిపాత్రమైన మంగళవారం ఉదయం అమ్మవారికి మహాపూజలు నిర్వహించడం జరిగినది. అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్షి శాస్త్రులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శక్తిపీఠం ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శర్మ చేతులమీదుగా అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి, అమ్మవారికి రుద్రయామల బగలా అష్టోత్తర నామర్చనలతో హరిద్రార్చన కార్యక్రమం నిర్వహించి, అమ్మవారికి అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. తనను నమ్మిన భక్తుల ప్రతిభందకాలను తొలగించే బగలాముఖీ అమ్మవారి దర్శనం చేసుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అమ్మవారి భక్తులకు కొడకంచి సుదర్శన్ గౌడ్ పులిహోర ప్రసాదం అందజేయడం జరిగినది.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే

హనుమకొండ (గౌతమ్ న్యూస్): హనుమకొండ జిల్లా కాజీపేట మండల పరిధిలోని 44, 45, 46, 64 డివిజన్లలో అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన 45 మంది బాధితులకు 11 లక్షల 14 వేల 500 రూ.లను, అలాగే కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు సుమారు 43 లక్షల 4 వేల 908 రూ.లను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చెక్కుల రూపంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేద ప్రజలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

చేయాల్సింది చాలావుంది!

ప్యారిస్ వేసవి విశ్వక్రీడా సంరంభం ముగిసింది. దాదాపు 850 పతకాలు విజేతలను వరించిన ఈ 2024 ఒలింపిక్స్‌లో 10 ప్రపంచ రికార్డులు, 32 ఒలింపిక్ రికార్డులతో సహా మొత్తం 42 రికార్డులు బద్దలయ్యాయి. మరి, భారత్ సాధించినదేమిటి అన్నప్పుడే ఆశ నిరాశలు దోబూచులాడతాయి. 117 మంది అథ్లెట్లతో, 16 క్రీడాంశాల్లో పోటీపడుతూ భారత ఒలింపిక్ బృందం ఎన్నో ఆశలతో విశ్వ వేదికపై అడుగుపెట్టింది. ఈసారి రెండంకెల్లో పతకాలు సాధిస్తామనే ఆకాంక్షను బలంగా వెలి బుచ్చింది. తీరా ఒలింపిక్స్ ముగిసేవేళకు అరడజను పతకాలతోనే (5 కాంస్యం, 1 రజతం) తృప్తి పడాల్సి వచ్చింది. గడచిన 2020 టోక్యో ఒలింపిక్స్‌లో సాధించిన 7 పతకాల అత్యుత్తమ ప్రదర్శనతో పోలిస్తే... ఇది ఒకటి తక్కువే. ఈ సంరంభంలో మొత్తం 84 దేశాలు పాల్గొంటే, ప్రపంచంలో అత్యధికంగా 145 కోట్ల జనాభా గల మన దేశం పతకాల పట్టికలో 71వ స్థానంలో నిలిచింది. మన పతకాలు, జనాభా నిష్పత్తి చూస్తే, ప్రతి 25 కోట్ల మందికి ఒక్క పతకం వచ్చిందన్న మాట. 'ఖేలో ఇండియా' పేరిట కోట్లు ఖర్చుచేస్తున్నామంటున్న పాలకులు ఆత్మశోధనకు దిగాల్సిన అంశమిది. ఫ్రాన్స్‌లో రాజకీయ సంక్షోభం, పొంచివున్న దాడుల పట్ల భద్రతా సిబ్బంది భయం, ఫ్రెంచ్ ప్రజానీకంలో పెద్దగా ఉత్సాహం లేకపోవడం... వీటన్నిటి మధ్య ప్యారిస్ ఒలింపిక్స్ సరిగ్గా జరుగు తాయో జరగవో అని అందరూ అనుమానపడ్డారు. అన్నిటినీ అధిగమించి ఈ విశ్వ క్రీడోత్సవం విజయవంతంగా ముగిసింది. పైగా, అస్తుబిస్తుగా ఉన్న ఫ్రెంచ్ ఆర్థిక వ్యవస్థకు ఇప్పుడు అత్యవ సరమైన కొత్త ఉత్సాహమూ నింపింది. క్రితంసారి కోవిడ్ మూలంగా టోక్యోలో ప్రేక్షకులు లేకుండానే పోటీలు నిర్వహించిన నేపథ్యంలో ఈసారి స్పాన్సర్లు, బ్రాడ్‌కాస్టర్ల నుంచి అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీకి ఒత్తిడి ఉంది. నిర్వాహకులు మొత్తం ప్యారిస్‌ను ఓపెన్-ఎయిర్ ఒలింపిక్ క్రీడాంగణంగా మార్చేసి, అందరూ ఆహ్వానితులే అనడంతో ఊహించని రీతిలో ఇది దిగ్విజయమైంది. పోటీల్లో పాల్గొన్న ఒకరిద్దరు క్రీడాకారుల జెండర్ అంశం, భారత రెజ్లర్ వినేశ్ ఫోగట్ అనర్హత వ్యవహారం లాంటివి మినహా ఈ ప్యారిస్ ఒలింపిక్స్ అతిగా వివాదాస్పదం కాలేదనే చెప్పాలి. ఉక్రెయిన్, గాజా లాంటి భౌగోళిక రాజకీయ అంశాలు, అలాగే అమెరికాలో ఎన్నికల వేడి, బ్రిటన్‌లో అల్లర్లు, బంగ్లాదేశ్‌లో సంక్షోభం లాంటివి పతాక శీర్షికలను ఆక్రమించేసరికి ఒలింపిక్స్ వివాదాలు వెనుకపట్టు పట్టాయనీ ఒప్పుకోక తప్పదు. ప్యారిస్ వేసవి ఒలింపిక్స్‌కు తెర పడింది కానీ, ఈ ఆగస్ట్ 28 నుంచి అక్కడే పారా ఒలింపిక్స్-2024 జరగనుంది. తదుపరి 2028 వేసవి ఒలింపిక్స్‌కు లాస్ ఏంజెల్స్ సిద్ధమవుతోంది. కేవలం రెండే పతకాలు సాధించిన 2016 నాటి రియో ఒలింపిక్స్‌తో పోలిస్తే, భారత్ మెరుగైన మాట నిజమే. అథ్లెటిక్స్, వెయిట్ లిఫ్టింగ్, మహిళా బ్యాడ్మింటన్‌లో వెనుకబడినా టేబుల్ టెన్నిస్, షూటింగ్‌లలో కాస్త ముందంజ వేశామన్నదీ కాదనలేం. ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించి, ఆ ఘనత సాధించిన తొలి భారతీయ షూటర్‌గా 22 ఏళ్ళ మనూ భాకర్ చరిత్ర సృష్టించారు. గోల్‌కీపర్ శ్రీజేశ్ సహా హాకీ బృందమంతా సర్వశక్తులూ ఒడ్డి, వరుసగా రెండో ఒలింపిక్స్‌లోనూ పతకం సాధించింది. ఇక ఈ ఒలింపిక్స్‌లో ఊరించి చేజారిన పతకాలూ చాలా ఉన్నాయి. భారత మల్లయోధురాలు వినేశ్ ఫోగట్ సంచలన విజయాలు నమోదు చేసినా, వంద గ్రాముల అధిక బరువు రూపంలో దురదృష్టం వెన్నాడకపోతే స్వర్ణం, లేదంటే కనీసం రజతం మన ఖాతాలో ఉండేవి. షట్లర్ లక్ష్యసేన్, అలాగే 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటర్ అర్జున్ బబుతా సహా కనీసం 6 సందర్భాల్లో మనవాళ్ళు ఆఖరి క్షణంలో నాలుగో స్థానానికి పరిమితమయ్యారు. లేదంటే పతకాల పట్టికలో మన దేశం మరింత ఎగబాకేదే. పతకాలు, విజయాల మాటెలా ఉన్నా, మన మార్కెటింగ్ విపణికి కొన్ని కొత్త ముఖాలు దొరికాయి. గాయాల నుంచి ఫీనిక్స్ పక్షిలా లేచిన నీరజ్ చోప్రా, పీవీ సింధుల మొదలు నిలకడగా ఏళ్ళ తరబడి ఆడిన శ్రీజేశ్, రెండు పతకాల విజేత మనూ భాకర్, బ్యాడ్మింటన్ క్రేజ్ లక్ష్యసేన్ దాకా పలువురు బ్రాండ్లకు ప్రీతిపాత్రులయ్యారు. కానీ ఇది సరిపోతుందా? ఆర్చరీ, బాక్సింగ్ సహా పలు అంశాల్లో నిరాశాజనక ప్రదర్శన మాటేమిటి? మిశ్రమ భావోద్వేగాలు రేగుతున్నది అందుకే. ఇప్పటికైనా మన ప్రాధాన్యాలను సరి చేసుకో వాలి. అత్యధిక జనాభా గల దేశంగా ప్రతిభకు కొదవ లేదు. ప్రతిభావంతుల్ని గుర్తించి, ప్రోత్సహించి, సరైన రీతిలో తీర్చిదిద్దడమే కరవు. మనకొచ్చిన 6 పతకాల్లో 4 దేశ విస్తీర్ణంలో 1.4 శాతమే ఉండే హర్యానా సంపాదించి పెట్టినవే. అంటే, మొత్తం పతకాల్లో హర్యానా ఒక్కదాని వాటా 66 శాతం. మరి, మిగతా దేశం సంగతి ఏమిటి? అక్కడి పరిస్థితులేమిటి? ప్రపంచంలోని అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థ మనదని జబ్బలు చరుచుకుంటున్న పాలకులు ఇవాళ్టికీ క్రీడలకు సరైన రీతిలో వస తులు, వనరులు ఇవ్వట్లేదు. పేరొచ్చాక సాయం చేస్తే సరిపోదు. క్షేత్రస్థాయిలో ఆటగాళ్ళకు నారు పోసి, నీరు పెట్టాలి. మన క్రీడా సంఘాలు, ప్రాధికార సంస్థలు రాజకీయ నేతల గుప్పెట్లో ఇరుక్కుపోవడం పెను విషాదం. పతకాలకై పోరాడాల్సిన ఆటగాళ్ళు లైంగిక వేధింపులు సహా అనేక సమస్యలపై రోడ్డెక్కి పోరాడాల్సిన పరిస్థితిని కల్పించడం మన ప్రభుత్వాల తప్పు కాదా? క్రీడా సంస్కృతిని పెంచి పోషించడానికి బదులు రాజకీయాల క్రీనీడలో ఆటను భ్రష్టు పట్టిస్తే, పతకాలు వచ్చేదెట్లా? అంతర్జాతీయ స్థాయిలో విజయానికి దూరదృష్టి, సరైన వ్యూహం, నిరంతరం పెట్టుబడి, స్పష్టమైన క్రీడా విధానం రాష్ట్ర స్థాయి నుంచే కీలకం. ఆ దిశగా ఆలోచించాలే తప్ప దాహమేసినప్పుడు బావి తవ్వితే కష్టం. అందుకే, 1900 తర్వాత నూటపాతికేళ్ళలో ఒలింపిక్స్‌లో ఇది మన రెండో అత్యుత్తమ ప్రదర్శన. ఇకనైనా అపూర్వ క్రీడాదేశంగా మనం అవతరించాలంటే, పాలకులు చేయాల్సింది చాలా ఉంది.

మూడు చదరపు కిలోమీటర్ల సెయింట్ మార్టిన్ ద్వీపం బంగ్లాదేశ్ అల్లర్లకుకారణమైందా

బంగ్లాదేశ్‌లో చెలరేగిన నిరసనలు ఒక్కసారిగా తీవ్ర రూపం దాల్చడం ఆ దేశం అల్లకల్లోలంగా మారింది. ఈ అల్లర్లతో ఒక్క వారంలోనే ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి దేశం విడిచి వెళ్లడం, నిరసనకారులు రెచ్చిపోయి షాపులు, బంగ్లాలు తగలబెట్టడం.. ఆర్మీ దేశాన్ని హస్తగతం చేసుకోవడం, మధ్యంతర ప్రభుత్వ ఏర్పాటు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాజీనామా చేయడం ఇలాంటి ఎన్నో పరిస్థితులు వెలుగుచూశాయి. అయితే ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేసిన బంగ్లాదేశ్ అల్లర్ల వెనుక చైనా, పాకిస్తాన్, తాజాగా అగ్రరాజ్యం కుట్ర ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని మాజీ ప్రధాని షేక్ హసీనా కూడా చెబుతున్నారు. దేశంలో నిరసనలకు, తాను పదవి కోల్పోవడానికి అమెరికా కారణమని ఆమె ఆరోపనలు చేశారు. బంగ్లా వదిలి వెళ్లే ముందు దేశ ప్రజల్ని ఉద్దేశించి హసీనా మాట్లాడాలని అనుకున్నప్పటికీ, అక్కడి సైన్యం అందుకు అనుమతించలేదు. వీటన్నింటికి అమెరికాకు 'సెయింట్ మార్టిన్స్' ద్వీపాన్ని ఇవ్వకపోవడమే కారణమని ఆమె ఆరోపించినట్లు తెలుస్తోంది. బంగాళాఖాతంలోని ఈశాన్య భాగంలో ఉంది ఈ సెయింట్ మార్టిన్ ద్వీపం. ఇది ఒక చిన్న పగడపు భూభాగం. బంగ్లాదేశ్ కాక్స్ బజార్-టెక్నాఫ్ కొనకు దక్షిణాన దాదాపు 9 కి.మీ దూరంలో ఈ దీవి ఉంది. దాదాపుగా 3700 మంది జనాభా ఇక్కడ నివాసం ఉంటున్నారు. వీరు చేపలు పట్టడం, వ్యవసాయం చేస్తూ జీవిస్తూ ఉంటారు. వరిసాగు చేస్తూ మయన్మార్‌కు ఎగుమతి చేస్తుంటారు.

ఈ ద్వీపం ఎలా ఏర్పడింది

18వ శతాబ్దంలో ఈ ద్వీపంలో అరబ్ వర్తకులు స్థిరపడి దీనికి జజీరా అనే పేరు పెట్టారు. స్థానికులు నారికెల్ జింజిరా లేదా కొబ్బరి ద్వీపం అని కూడా పిలుస్తారు. తరువాత 1900ల్లో ఈ ద్వీపాన్ని ఇంగ్లాండ్ వాళ్లు బ్రిటిష్ ఇండియాలో భాగం చేసుకొన్నారు. క్రిస్టియన్ గురువు సెయింట్ మార్టిన్ పేరును ఈ ద్వీపానికి పెట్టారని చెబుతారు. 1947లో భారత్ విడిపోయిన తర్వాత ఇది తూర్పు పాకిస్థాన్‌లో భాగమైంది. 1971 తర్వాత బంగ్లాదేశ్‌కు దక్కింది. 1974లో దీనిపై బంగ్లా సార్వభౌమత్వాన్ని అంగీకరిస్తూ మయన్మార్- బంగ్లాదేశ్ ఒప్పందం కూడా చేసుకొంది. తరువాత 2012లో ఇంటర్నేషనల్ ట్రిబ్యునల్ ఫర్ ది లా ఆఫ్ ది సీ ద్వారా ఈ ద్వీపంపై బంగ్లాదేశ్ సార్వభౌమాధికారాన్ని గుర్తించింది. అయితే ఇక్కడ సముద్ర సరిహద్దుల గుర్తింపు పూర్తికాలేదు. దీంతో ఇరు దేశాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. బంగ్లాదేశ్ మత్స్యకారుల పడవలపై మయన్మార్ దళాలు కాల్పులు జరపడం పరిపాటిగా మారింది. సెయింట్ మార్టిన్ ద్వీపం బంగ్లాదేశ్‌కు కీలకమైన ఆర్థిక, పర్యావరణ ఆస్తిగా ఉంది. ఈ ద్వీపం బంగ్లాదేశ్ ప్రత్యేక ఆర్థిక మండలి పరిధిలోకి వస్తుంది. ఇది చేపలు, చమురు, గ్యాస్ వంటి విలువైన సముద్ర వనరుల వెలికితీతకు ఉపయోగపడుతోంది. ఈ ద్వీపం ఒక ప్రసిద్ధ పర్యాటక కేంద్రం. దాని సహజమైన బీచ్‌లు, సాంస్కృతిక వారసత్వంతో సందర్శకులను ఆకర్షిస్తుంది.

హసీనా ఆరోపణలతో హాట్‌టాపిక్‌గా మార్టిన్ ద్వీపం..

ప్రస్తుతం ఈ చిన్న దీవి హాట్‌టాపిక్‌గా మారింది. దీనికి కారణం ఇటీవల షేక్ హసీనా చేసిన ఆరోపణలే కారణం. రాజకీయ మద్దతు కోసం అమెరికా ఈ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించిందని, కానీ తాను అంగీకరించలేదని తెలిపింది. సెయింట్ మార్టిన్ ద్వీపంపై. సార్వభౌమాధికారాన్ని అమెరికాకు అప్పగించి ఉంటే.. ఇప్పుడు బంగ్లాదేశ్‌లో తాను అధికారంలో ఉండేదాన్నని పేర్కొన్నారు. ఈ ద్వీపం యమన్మార్‌కు దగ్గరగా ఉంటుంది. వివిధ దేశాల మధ్య సముద్ర మార్గాలకు కీలకంగా వ్యవహరిస్తోంది. బంగాళా ఖాతంలో పలు దేశాల మధ్యలో ఉండటంతో అగ్రరాజ్యం అమెరికా దృష్టి దీనిపై ఎప్పటి నుంచో ఉన్నట్లు వినికిడి. కానీ ఈ ద్వీపంపై తమకు ఆసక్తి లేదని పలుమార్లు అమెరికా అధికారికంగా చెబుతూ వస్తోంది. తాజాగా సైతం మార్టిన్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవలనే ఆలోచన తమకు ఎప్పుడూ లేదని యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతనిధి మాథ్యూ మిల్లర్ పేర్కొన్నారు. కానీ మార్టిన్ ద్వీపంలో అమెరికా తమ స్థావరం ఏర్పాటుకు చాలా ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. సముద్ర మార్గం ద్వారా ప్రపంచ వాణిజ్యానికి ఎంతో ముఖ్యమైన మలక్కా జలసంధిపై నేరుగా కలుపుతుంది. కనుక ఈ ద్వీపంలో సైనిక స్థావరం ఏర్పాటు చేస్తే మలక్కాజలసంధి చుట్టూ ఉన్న ప్రాంతాల్లో పట్టు సాధించేందుకు వీలవుతుందని అగ్రరాజ్యం జభావించినట్లు సమాచారం. దీనికి సమీపంలో కాక్స్ బజార్ పోర్టును చైనా నిర్మిస్తోంది. దీనికి సమీపంలోని ఈ ద్వీపంలో స్థావరం ఉంటే నిఘాకు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందని అగ్రరాజ్యం భావిస్తోంది. దీంతోపాటు ఏకకాలంలో ఇక్కడి నుంచి చైనా, మయన్మార్‌పై నిఘా పెట్టేందుకు అవకాశం లభిస్తుంది. అందుకే దీనిని దక్కించుకునేందుకు పలుమార్లు ప్రయత్నించినట్లు, అక్కడ స్థావరం ఏర్పాటుకు చాలా యత్నాలు చేసినట్లు తెలుస్తోంది.. అప్పటి నుంచి ఈ అంశం పలుమార్లు తెరపైకి వస్తూనే ఉంది.

జలవిద్యుత్ అవసరాలకే శ్రీశైలం



హైదరాబాద్: జలవిద్యుత్ అవసరాలకే శ్రీశైలం జలాశయాన్ని నిర్మించారని తెలంగాణ రాష్ట్రం మరోసారి స్పష్టం చేసింది. ట్రిబ్యునల్ ఏదైనా మార్పు చేసేవరకు ఇది కొనసాగుతుందని పేర్కొంది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపకాల విషయంలో జస్టిస్ బ్రిజేశ్‌కుమార్ నేతృత్వంలోని కృష్ణా ట్రిబ్యునల్-2కు ఇటీవల ఏపీ సమర్పించిన స్టేట్ ఆఫ్ కేస్ (ఎస్‌వోసీ)పై తెలంగాణ కౌంటర్ దాఖలు చేసింది. తెలంగాణ దాఖలు చేసిన ఎస్‌వోసీపై ఏపీ సోమవారం తమ వాదనలతో కౌంటర్ దాఖలు చేసింది. ఇరు రాష్ట్రాలు దాఖలు చేసిన కౌంటర్లపై పరస్పర రిజాయిండర్లు దాఖలు చేయడానికి 15 రోజుల సమయాన్ని కృష్ణా ట్రిబ్యునల్-2 కేటాయించింది. తెలంగాణ ఎస్‌వోసీలోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి.

ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు జరగాలి

ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు ఇంకా జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జలాశయాలైన శ్రీశైలం, సాగర్‌లపై ఆధారపడి ఏపీలో నిర్మించిన ప్రాజెక్టులకు 520.7 టీఎంసీలు అవసరమని ఏపీ చేసిన వాదన చెల్లుబాటుకాదు. "కృష్ణా పరీవాహక ప్రాంతంలో 70 శాతం నీటి లభ్యతకు పశ్చిమ కనుమల్లో కురిసే వర్షాలే కారణం. ఉప నదులు/సబ్ బేసిన్ల వారీగా కాకుండా బేసిన్‌లో చివరన ఉన్న ప్రకాశం బరాజ్ వద్ద నీటి లభ్యతను మాత్రమే కృష్ణా ట్రిబ్యునల్-1 లెక్కించింది. ఉమ్మడి ఏపీని ఒక యూనిట్‌గా పరిగణించి గంపగుత్తగా 811 టీఎంసీల జలాలను కేటాయించింది. రాష్ట్రంలో నీటి కొరత ఉన్న ప్రాంతాల అవసరాలను పరిశీలించకుండానే, రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందాల ఆధారంగా అప్పటికే ఉన్న ప్రాజెక్టుల కింద వినియోగాన్ని పరిరక్షించింది. ఆంధ్రలో బేసిన్ వెలుపలి ప్రాంతాలకు నీళ్లను తరలించేందుకు, కృష్ణా ప్రధాన పాయపై ప్రాజెక్టుల నిర్మాణానికి ఈ నిర్ణయం దారితీసింది. తెలంగాణలో కృష్ణా బేసిన్ లోపలి ప్రాంతాల అవసరాలను తీర్చడానికి చిన్న, మధ్యతరహా ప్రాజెక్టులను మాత్రమే ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడంతో ఈ ప్రాంతానికి అన్యాయం జరిగింది. బేసిన్ లోపలి ప్రాంతాలకే ప్రాధాన్యత ఇవ్వాలనే నిబంధన తెలంగాణకు అనుకూలంగా ఉన్నా ప్రయోజనం లేకుండా పోయింది. నీటి వాటాల కోసం సరిపడ నీటి లభ్యత లేని ఉప నదులపైనే తెలంగాణ ఆధారపడగా, ఏపీ మాత్రం కృష్ణా ప్రధాన పాయ ద్వారా భారీ లబ్ధిని పొందుతోంది.

సమన్యాయ సిద్ధాంతాన్ని పాటించలేదు

కృష్ణా ట్రిబ్యునల్-1 సమన్యాయ సిద్ధాంతాన్ని అమలు చేయలేదు. 1971లో రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందం ఆధారంగా 751.2 టీఎంసీల (ఏపీ 114.9, మహారాష్ట్ర 386.7, కర్ణాటక 249.6 టీఎంసీలు) వినియోగాన్ని పరిరక్షించింది. ఆయా ప్రాజెక్టుల ద్వారా జరుగుతున్న నీటి వినియోగాన్ని సమగ్రంగా పరీక్షించకుండానే ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రాలు పరస్పర సమ్మతితో సమర్పించిన ప్రాజెక్టుల జాబితా ఆధారంగా మరో 942.16 టీఎంసీల (ఏపీ 634.26, మహారాష్ట్ర 52.95, కర్ణాటక 254.95 టీఎంసీలు) వినియోగాన్ని సంరక్షించింది. ప్రాజెక్టుల హైడ్రాలజీ, క్యాచ్‌మెంట్ ఏరియా, వర్షపాతం వంటి అంశాలను పరీక్షించకుండానే ఈ నిర్ణయాలను ట్రిబ్యునల్ తీసుకుంది. ఈ నీళ్లను బేసిన్ లోపలి ప్రాంతాల్లో వాడుతున్నారా? వెలుపలి ప్రాంతాల్లో వాడుతున్నారా? అనే అంశాన్ని సైతం పరీక్షించలేదు. ఎలాంటి శాస్త్రీయ విధానం గానీ సమన్యాయ సిద్ధాంతాన్ని గానీ ట్రిబ్యునల్ అవలంభించలేదు.

50: 50 నిష్పత్తిలో పంపిణీ చేయాలి

ప్రాజెక్టుల వారీగా కృష్ణా ట్రిబ్యునల్-1 కేటాయింపులు చేసిందని ఏపీ ప్రభుత్వం వక్రభాష్యం చెప్పింది. ఏపీ పేర్కొన్నట్టు ప్రాంతాల వారీగా, ప్రాజెక్టుల వారీగా కేటాయింపులేమీ జరగలేదు. గుంపగుత్తగానే కేటాయింపులు చేసింది. ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంపకాలు జరగే వరకు ప్రాజెక్టులను కృష్ణా బోర్డుకు అప్పగించే అంశం ఉత్పన్నం కాదు. శ్రీశైలం జలాశయం నుంచి కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు 173.5 టీఎంసీలు అవసరం. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ, తెలంగాణ మధ్య 66:34 నిష్పత్తిలో కృష్ణా జలాల తాత్కాలిక పంపకాల కోసం 2015లో చేసుకున్న ఒప్పందం ఆ ఒక్క ఏడాది కోసమే. ఇప్పుడు 50: 50 నిష్పత్తిలో కృష్ణా జలాలను పంపిణీ చేయాలి. కృష్ణా ట్రిబ్యునల్-1 నిర్ణయాలను పునః సమీక్షించరాదు: ఏపీ ఇప్పటికే ఉన్న ప్రాజెక్టులకు కృష్ణా ట్రిబ్యునల్-1 చేసిన కేటాయింపులను పునఃసమీక్షించడానికి వీల్లేదని ఏపీ ప్రభుత్వం పేర్కొంది. 75 శాతం లభ్యత ఆధారంగా చేసిన కేటాయింపులను పునః సమీక్షించడానికి ఆస్కారం లేదని చెప్పింది.

తెలంగాణలో డెంగ్యూ డేంజర్ బెల్స్

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా డెంగ్యూ కేసులు పెరుగుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు జ్వర పీడితులు క్యూ కడుతున్నారు. సాధారణం కంటే 20 శాతం ఎక్కువగా కేసులు నమోదవుతున్నాయి. హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, కరీంనగర్‌లో డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ముందస్తు చర్యలు లేకే డెంగ్యూ కేసులు పెరుగుతున్నాయని రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జ్వరాల బాధితుల సంఖ్య. పెరుగుతోంది. ఎంజిఎంలో రోజుకు 30 జ్వరం కేసులు నమోదు అవుతుండగా.. రెండు డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. దీంతో 20 పడకల ప్రత్యేక ఫీవర్ వార్డ్ ఏర్పాటు చేశారు. ఎంజీఎం ఆస్పత్రిలో ప్రస్తుత రోజులకు సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయని.. డెంగ్యూ ఇమేజింగ్ ఫీవర్, డెంగ్యూ షాట్ సిండ్రోమ్ వస్తే వెంటనే హాస్పిటల్‌లో అడ్మిట్ కావాలని సూపరిండెంట్ మురళి తెలిపారు.

ఇజ్రాయిల్‌పై ఈ వారమే ఇరాన్ దాడి చేయొచ్చు..

యూఎస్ బిగ్ వార్నింగ్..

ఇరాన్ లేదా దాని ప్రాక్సీలు రానున్న రోజుల్లో ఇజ్రాయిల్‌పై దాడికి దిగే అవకాశం ఉందని అమెరికా ఇంటెలిజెన్స్‌ని ఉటంకిస్తూ వైట్‌హౌజ్ వర్గాలు హెచ్చరించాయి. "ఈ వారంలోనే దాడి జరిగే అవకాశం ఉంది" అని వైట్‌హౌజ్ ప్రతినిధి జాన్ ఎఫ్ కిర్బీ అన్నారు. ప్రతీకార దాడిని ఊహించి ఇజ్రాయిల్ సైన్యం సంసిద్ధతను వ్యక్తి చేసిన తర్వాత ఈ హెచ్చరికలు వచ్చాయి. హమాస్ పొలికట్ చీఫ్ ఇస్మాయిల్ హనియే, హిజ్బుల్లా సీనియర్ కమాండర్ ఫువాద్ షుక్రని హతమార్చారు. ఫువాద్‌ని మాత్రం తమ వైమానిక దాడిలో హతం చేసినట్లు ఇజ్రాయిల్ ప్రకటించింది. అయితే, హమాస్ చీఫ్ హనియే హత్యకు మాత్రం ఇజ్రాయిల్ బాధ్యత వహించలేదు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ప్రమాణస్వీకారం కార్యక్రమం కోసం హనియే ఇరాన్ రాజధాని టెహ్రాన్ వచ్చిన సమయంలో జరిగిన దాడిలో హత్య చేయబడ్డాడు. ఈ దాడి ఇజ్రాయిల్ చేసిందని ఇరాన్, హమాస్, హిజ్బుల్లా ఆరోపిస్తున్నాయి. దీనికి తప్పకుండా ప్రతీకారం ఉంటుందని హెచ్చరించింది. ఇప్పటికే ఇరాన్ సుప్రీంలీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఆ దేశ బలగాలకు దాడికి సిద్ధం కావాలని ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. ఈ ఉద్రిక్తతల కారణంగా మధ్యప్రాచ్యంలో ఎప్పుడు ఏం జరుగుతుందో అనే ఆందోళన నెలకొంది. మరోవైపు ఇజ్రాయిల్‌కి అండగా అమెరికా తన యుద్ధ నౌకల్ని పంపింది. దాడి జరిగితే ఇజ్రాయిల్‌కి మద్దతు నిలుస్తామని చెప్పింది. ఇదిలా ఉంటే ఉద్రిక్తతల వేళ హమాస్-ఇజ్రాయిల్ మధ్య కాల్పులు విరమణకు మద్దతుగా అమెరికాతో పాటు యూకే, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీలు సంయుక్త ప్రకటన చేశాయి. ఇరాన్‌ని శాంతించాలని కోరాయి. ఈజిప్ట్ మరియు ఖతార్ మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణపై చర్చలు గురువారం తిరిగి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అయితే, ఇరాన్ దాడి చేస్తే, ఈ చర్చలు ఆలస్యం అయ్యే అవకాశం ఉందని వైట్ హౌస్ ప్రతినిధి పేర్కొన్నారు.

యాంటీ ట్యాంక్ క్షిపణి ప్రయోగం విజయవంతం

రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు డీఆర్‌డీవో, ఆర్మీ సంయుక్తంగా స్వదేశీ పరిజ్ఞానంతో చేపట్టిన యాంటీ ట్యాంక్ క్షిపణి వ్యవస్థ ప్రయోగం విజయవంతమైంది. ఇటీవల రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లోని ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ఈ పరీక్ష నిర్వహించినట్లు డీఆర్‌డీవో అధికారులు తెలిపారు. మ్యాన్-పోర్టబుల్ యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైల్ సిస్టమ్‌లో క్షిపణి, లాంచర్, టార్గెట్ అక్విజిషన్ సిస్టమ్, ఫైర్ కంట్రోల్ యూనిట్ ఉంటాయి. ఈ యాంటీ ట్యాంక్ గైడెడ్ క్షిపణి లేదా ఏటీజీఎం వ్యవస్థ పగలు మరియు రాత్రి రెండింటినీ.. అలాగే అత్యుత్తమ దాడి సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. డ్యూయల్ మోడ్ సీకర్ ఫంక్షనాలిటీ ట్యాంక్ వార్‌ఫేర్ కోసం క్షిపణి సామర్థ్యానికి విలువ పెంచుతుందని అధికారులు తెలిపారు. క్షిపణి ప్రయోగం విజయవంతం కావడంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్.. డీఆర్‌డీవో, ఆర్మీని అభినందించారు. అధునాతన సాంకేతికత ఆధారిత రక్షణ వ్యవస్థ అభివృద్ధిలో స్వావలంబన సాధించడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు.ు

చేపల కోసం శ్రీశైలం డ్యాం దగ్గర పెద్దఎత్తున మత్స్యకారులు

అమరావతి,: శ్రీశైలం ప్రాజెక్టు దిగువన ఉన్న లింగాలగట్టు వద్ద అధికారులు డ్యాం క్రెస్ట్‌గేట్లను మూసివేసి దిగువకు నీటి విడుదలను నిలిపివేయడంతో మత్స్యకారులు తమ దేశ పడవల్లో చేపల వేటకు పెద్ద సంఖ్యలో వచ్చారు గత రెండు వారాలుగా శ్రీశైలం ప్రాజెక్టులోకి ఎగువ నుంచి భారీగా ఇన్ ఫ్లో రావడంతో డ్యాం దాదాపు పూర్తి స్థాయికి చేరుకుంది. అయితే గత రెండ్రోజుల నుంచి ఇన్ ఫ్లో క్రమంగా తగ్గుముఖం పట్టడంతో అధికారులు డ్యామ్ క్రెస్ట్ గేట్లను మూసివేశారు. ఇన్ని రోజుల నుంచి దిగువకు భారీ ప్రవాహం ఉండడంతో మత్స్యకారులకు చేపల వేటకు అనుమతి నిరాకరించారు. మంగళవారం చివరి క్రెస్ట్ గేట్‌ను మూసివేసిన వెంటనే, చాలా మంది మత్స్యకారులు తమ దేశ పడవలతో ఆయుధాలతో ప్రాజెక్ట్ సమీపంలోని లింగాలగట్టు వద్ద చేపల వేట కోసం కృష్ణా నదిలోకి ప్రవేశించారు. ఇన్ని రోజులు భారీగా వస్తుండడంతో మార్కెట్‌లో మంచి ధరలు పలుకుతున్న భారీ, పెద్ద చేపలు తమ వలల్లో చిక్కుకుపోతాయని మత్స్యకారులు భావిస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలోని మత్స్యకారుల చిత్రాలు, వీడియోలు వివిధ సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేయబడ్డాయి. సుమారు 13,14 రోజులుగా జలాశయం గేట్లు తెరిచి ఉంచడంతో మత్స్యకారుల చేపల వేటకు తీవ్ర ఇబ్బంది నెలకొంది. తాజాగా జలాశయం వద్ద వరద ప్రవాహం తగ్గడంతో గేట్లు మూశారు. దీంతో మత్స్యకారులు ఆనందంతో వందల సంఖ్యల్లో పుట్టిలతో చేపల వలలు తీసుకుని వచ్చారు. ఈ మత్స్యకారుల వీడియో సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి.

షేక్ హసీనాపై 'మర్డర్ కేసు' నమోదు.. కారణమిదే..

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కష్టాల ఊబిలో కూరుకుపోతుంది. తాజాగా.. ఆమెపై హత్య కేసు నమోదైందని సమాచారం అందుతోంది. ఈ కేసులో హసీనాతో పాటు పలువురి అధికారుల పేర్లు వినిపిస్తున్నాయి. బంగ్లాలో గత కొన్ని వారాలుగా హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయి. ఈ నిరసనల్లో 500 మందికి పైగా మరణించారు. ఈ క్రమంలో.. హసీనా తన పదవికి రాజీనామా చేసి బంగ్లాదేశ్‌ను విడిచిపెట్టి వెళ్లింది. ఢాకా ట్రిబ్యూన్ కథనం ప్రకారం.. హసీనా సహా 6 మందిపై హత్య కేసు నమోదు చేశారు. ఈ కేసు జూలై 19న ఢాకాలోని మహ్మద్‌పూర్ ప్రాంతంలో జరిగింది. పోలీసు కాల్పుల్లో కిరాణా దుకాణం యజమాని అబూ సయీద్ మృతి చెందాడు. ఇందులో పలువురు పోలీసు అధికారులు, ప్రభుత్వ పెద్దల పేర్లు కూడా ఉన్నట్లు సమాచారం. హసీనాతో పాటు నిందితుల్లో అవామీ లీగ్ జనరల్ సెక్రటరీ ఒబైదుల్ క్వాదర్, మాజీ హోం మంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్, మాజీ పోలీస్ ఐజీ చౌదరి అబ్దుల్లా అల్ మామున్, డీబీ మాజీ చీఫ్ హరునోర్ రషీద్, డీఎంపీ మాజీ కమిషనర్ హబీబుర్ రెహమాన్, డీఎంపీ మాజీ అధికారి బిప్లబ్ కుమార్ సర్కార్ ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. కాగా.. ఈ ఘటనకు సంబంధించి మహ్మద్‌పూర్‌కు చెందిన అమీర్ హమ్జా షతీల్ ఫిర్యాదు చేశారు. ఈ కేసుపై మంగళవారం కోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది. వివాదాస్పద ఉద్యోగ రిజర్వేషన్ వ్యవస్థపై తన అవామీ లీగ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విస్తృత నిరసనల నేపథ్యంలో.. గత వారం రాజీనామా చేసి భారతదేశానికి పారిపోయిన 76 ఏళ్ల హసీనాపై నమోదైన మొదటి కేసు ఇది. జూలై 19న రిజర్వేషన్ ఉద్యమానికి మద్దతుగా చేపట్టిన నిరసనలో పోలీసులు జరిపిన కాల్పుల్లో సయీద్ చనిపోయాడు. ఆగస్టు 5న బంగ్లాదేశ్‌లో హసీనా ప్రభుత్వం పతనం తర్వాత దేశవ్యాప్తంగా చెలరేగిన హింసాత్మక ఘటనల్లో 230 మందికి పైగా మరణించారు. కోటా వ్యతిరేక నిరసనలు జూలై మధ్యలో ప్రారంభమైనప్పటి నుండి హింసలో మరణించిన వారి సంఖ్య 560కి చేరుకుంది. కాగా.. హసీనా నేతృత్వంలోని ప్రభుత్వం పతనం తర్వాత బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. 84 ఏళ్ల నోబెల్ బహుమతి గ్రహీత ముహమ్మద్ యూనస్‌ను ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా నియమించారు. యూనస్ తన 16 మంది సభ్యుల సలహా మండలి పోర్ట్‌ఫోలియోలను గత వారం ప్రకటించారు.

అంకెలు, అక్షరాలు అపురూపమే కానీ

కేంద్ర బడ్జెట్‌లో అంకెలు, అక్షరాలు అపురూపంగా ఉన్నాయి. కానీ దళిత బహుజన మైనార్టీలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డారు అని చెప్పక తప్పదు. ఎందుకంటే ఆ బడ్జెట్ పన్నుకట్టే వారికి అనుకూలంగా ఉంది . అస్పృశ్యులను, నిరక్షరాస్యులను, వృత్తికారులను, సాంకేతికపరులను పూర్తిగా ఈ బడ్జెట్ నిర్లక్ష్యం చేసింది. ఇందులో ప్రధానంగా బడ్జెట్‌కు ఉండే రాజ్యాంగ స్పృహ తగ్గింది. డా. బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో ఏమి పొందుపరిచారో దళిత బహుజనుల సంరక్షణల కోసం ఏమి పొందుపరిచారో ఆ సూత్రాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది. భారతదేశ ఆర్థిక ఉత్పత్తిలో దళిత బహుజనులను భాగస్వామ్యం చేసినప్పుడే భారతదేశం సంపద నిబిడీకృతమవుతుందని అని అంబేద్కర్ చెప్పారు. దళితులు శ్రామిక శక్తులు వారికి భూమి, ఉపాధి సాంకేతిక జ్ఞానం, శ్రమ, నైపుణ్యం కలిగించినప్పుడే భారతదేశ సంపద పెరుగుతుంది. భారతదేశం ముఖ్యంగా గ్రామీణ వ్యవసాయక దేశం. ఈ బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధికి 2.66 లక్షల కోట్లు మాత్రమే కేటాయించారు. నిజానికి గ్రామాల్లో ఊరు వేరుగా ఉంది. దళిత వాడ వేరుగా ఉంది. దళిత వాడకు విద్యుత్ సౌకర్యం లేదు. దళితవాడకు మంచినీటి సదుపాయం లేదు. మురుగుపారే డ్రైనేజ్ సిస్టమ్ లేదు. రోడ్లు లేవు. దళితులు 3,4 కుటుంబాలు ఒక్క సెంటులో జీవిస్తున్నారు. దళితవాడలు ఇంకా మురికిగానే ఉన్నాయి. దళిత జీవితాన్ని దుర్భరంగా పెట్టారు. భారతదేశంలోని గ్రామాలు చూసిన విదేశీ పరిశోధకులు ఇది స్పృశ్య భారతమా అస్పృశ్య భారతమా? అని అడుగుతున్నారు.

కునారిల్లుతున్న విద్యా బడ్జెట్!

భారతదేశానికి ఊపిరి లాంటి విద్యారంగానికి భారీగా కోత పెట్టారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.1.29 లక్షల కోట్లు కేటాయించగా, ఈసారి రూ.1.20 లక్షల కొట్లే ఇచ్చి రూ.9. వేల కోట్లు తగ్గించారు. కొన్నింటికి పెంచి, మరికొన్నింటికి తగ్గించారు. కేంద్ర విశ్వ విద్యాలయ స్థాయిలో కూడా ల్యాబులు, లైబ్రరీలు లేవు. పరిశోధనలకు సరైన స్కాలర్‌షిప్‌లు లేవు. భారతదేశంలో ఉన్నత విద్య సరిగా లేక ఉన్న విద్యార్థులు విదేశాలకు వలస కడుతున్నారు. భారతదేశంలో విద్య ఉన్నతమైనది కాదని ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతుంది. విద్యా వ్యవస్థ దెబ్బతీయటం అనేది ఒక పద్ధతి ప్రకారం పెద్ద ఎత్తున కుట్ర జరుగుతుంది. నిజానికి విద్యారంగంలో విద్యారంగాన్ని దెబ్బతీసే అనేక కోతలు విధించబడ్డాయి. ఉన్నత విద్య నియంత్రణ మండలి యూజీసీకి 60 శాతానికి పైగా నిధులు తగ్గించారు. గత ఆర్థిక సంవత్సరం సవరించిన అంచనాలతో పోలిస్తే ప్రపంచస్థాయి సంస్థలకు నిధులు రూ. 1300 కోట్ల నుంచి రూ.1800 కోట్లకు పెంపు చేశారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)కు 6,407 కోట్ల నుంచి రూ.5,500 కోట్లకు నిధుల తగ్గింపు, ఐఐఎంలకు రూ. 331 కోట్ల నుంచి రూ. 212 కోట్లకు కేటాయింపులు తగ్గింపు, ఐఐటీలకు రూ. 10,384 కోట్ల నుంచి రూ. 10,324 కోట్లకు తగ్గింపులు జరిగాయి.

ఉద్యోగ కల్పన హుళక్కి..

ఈ బడ్జెట్ ప్రభుత్వ ఉద్యోగాలను నిరాకరిస్తుంది. ఈ బడ్జెట్ ముఖ్యంగా కార్పొరేట్ హస్తాల్లో ఇరుక్కుపోయినట్టు నిరూపిస్తుంది. ఇవాళ నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేక మత్తుమందులకు, గంజాయికి, నేరాలకు పాల్పడుతున్నారు. వారికి ప్రభుత్వ ఉద్యోగ వసతి రైల్వే, విద్యుత్, టెలిఫోన్, బ్రిడ్జ్ నిర్మాణంలో, గృహనిర్మాణంలో కలిగించినట్లయితే వారు నేరస్థులుగా, అర్థ నేరస్థులుగా వారు జీవించరు. వారిలో వ్యక్తిత్వ నిర్మాణ దక్షత పెరుగుతుంది. ఒక యువకుని వ్యక్తిత్వ నిర్మాణానికి లౌఖికవాద భావజాలం, లౌకికవాద దృష్టి, సామాజిక స్ఫూర్తి ఇవన్నీ కూడా పెంపొందించే శిక్షణ అవసరం. స్కిల్ నైపుణ్యం ఒక్కటే చాలదు.

పేదల గుడిసెలపై భారీ భవంతులు..

పట్టణాల్లో మురుగువాడల్లో దళితులు, ఆదివాసీలు, గ్రామాల్లో ఉన్న వృత్తికారులు పట్టణాలకు వెళ్లి మురుగువాడల్లో జీవిస్తున్నారు. నివాసానికి ఇళ్లు లేక మురుగు కాలువల మీద చెక్కబద్దలు వేసుకొని వాటిమీద జీవిస్తున్నారు. కార్పొరేట్ శక్తులు పెద్ద పెద్ద భవనాలు నిర్మించుకుంటున్నారు. బలవంతంగా పేదల గుడిసెలు ఖాళీ చేయిస్తున్నారు. ఈ మురుగువాడల నిర్మూలనకు, నూతన పారిశ్రామిక వాడల నిర్మాణానికి పథకాలు లేవు. అందువల్ల ఇది పూర్తిగా అగ్రవర్ణ కార్పొరేట్ బడ్జెట్‌గానే మన ముందు నిలబడుతుంది.

శ్రామికుల ఆదాయ మార్గంపై కోత!

ఇకపోతే ఉపాధిహామి రంగంపై ఈ బడ్జెట్‌లో కోతలు విధించి బుద్ధి పూర్వకంగాన శ్రామికుల ఆదాయ మార్గాన్ని దెబ్బతీస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. నిజానికి డా.బి.ఆర్.అంబేద్కర్ బడ్జెట్ నిర్మాణంలో తప్పకుండా భూమి పంపకం ఉండాలని, కుల నిర్మూలనా భావం ఉండాలని, కులాన్ని నిర్మూలించే భావ చైతన్యం కోసం, ఆచరణాత్మక కార్యక్రమం కోసం బడ్జెట్‌లో తగిన కేటాయింపులు ఉన్నప్పుడే, దేశంలో సామరస్యత, శాంతి ప్రజ్వరిల్లుతాయని దేశానికి మత సామరస్యం, లౌకికవాద భావన సామ్యవాద సిద్ధాంత స్ఫూర్తి చాలా అవసరం అని నొక్కి చెబుతూ వచ్చారు. ఈనాడు దళిత, బహుజన, మైనార్టీ, స్త్రీ లౌకికవాద మేధావులంతా పార్టీలకు అతీతంగా డా.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో ఆలోచించి ఏ భావజాల ఆధీనతలకు లోబడకుండా సామ్యవాద లౌఖికవాద భారతాన్ని నిర్మించడం కోసం నడుం కట్టాల్సిన చారిత్రక సందర్భం ఇది. అప్పుడే భారతదేశంలో ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలందరికి జీవించే హక్కుతో, జీవన సౌందర్యంతో, వ్యక్తిత్వ వికాసంతో మానవాభ్యుదయ సోపానంతో ఆ సోపానాన్ని అధిరోహించి విజయపతకాలు ఎగరేస్తారని ఆశిద్దాం. ఆ దిశగా పయనిద్దాం.

పదోన్నతులే కాదు.. పాఠశాలల్ని ఉన్నతీకరించాలి!!

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ప్రభుత్వ పాఠశాల విద్యారంగం దశను, దిశను మార్చడానికి ప్రయత్నించడం అభినందించదగ్గ అంశం. అందులో భాగంగా గత కొన్నేళ్లుగా నిలిచిపోయిన ప్రమోషన్లు, బదిలీలు ప్రక్రియను కొనసాగించడం ద్వారా సుమారు ముప్పైవేల మంది టీచర్లకు పదోన్నతి కల్పించడం ప్రభుత్వ విద్యారంగ చరిత్రలో చారిత్రాత్మకమైనది. అందుకు ప్రత్యేకంగా కృషిచేసిన అధికార వర్గ కృషికి కృతజ్ఞతలు తెలుపవలసిందే. ఈ సందర్భంగా ఆయా ఉపాధ్యాయ సంఘాల స్వార్థ చింతన వల్ల అతీగతీ లేకుండా ఆగిపోయిన కామన్ సర్వీస్ రూల్స్ అంశం గూర్చి, అటు ప్రభుత్వ ఇటు పంచాయతీరాజ్ యాజమాన్యాల నాయకులు టీచర్లు ప్రభుత్వ విద్యారంగం ఎదుర్కొంటున్నటు వంటి సంక్షోభ స్థితిని గుర్తిస్తూ 'సొంత లాభం కొంత మానుకుని' పాఠశాలల అభ్యున్నతికి తోడ్పడవలసి ఉన్నది. ఇన్ని వేల ప్రమోషన్లు ఇచ్చినా వేలాదిమంది బదిలీలు జరిగినా పాఠశాల విద్యారంగంలో పర్యవేక్షణ లేకపోవడం వల్ల మొత్తం విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా కొనసాగుతున్నది. 500కు పైగా మండల విద్యాధికారి పోస్టులు 60కి పైగా డిప్యూటీ డిఇఓ పోస్టులు, 30 దాకా జిల్లా విద్యాశాఖ అధికారుల పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రభుత్వ విద్యారంగ నానాటికి పర్యవేక్షణ లేమితో కునారిల్లిపోతున్న వాస్తవాన్ని ఉపాధ్యాయ సంఘాలు గుర్తించవలసి ఉన్నది. అందుకు ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని ఈ ఖాళీలతో పాటు డైట్ లెక్చరర్స్, జేఎల్స్, ప్రమోషన్లకు సంబంధించిన అంశాలను కూడా పరిష్కరించాల్సి ఉన్నది. అట్లాగే పర్యవేక్షకులు లేరన్న కారణంతో పదోన్నతి పొందిన టీచర్లు తమ విద్యుక్త ధర్మాన్ని విస్మరిస్తే తాము పొందుతున్న జీతాలకు తమ బడిలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందలేకపోతున్న పిల్లలకు ద్రోహం చేస్తున్నట్లే. ఇన్నివేల ప్రమోషన్స్ ఇచ్చామని ప్రభుత్వం, ప్రమోషన్లు వచ్చాయని సంతోషంలో టీచర్లు... విద్యారంగం ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను గుర్తించకపోతే విద్యార్థుల భవిష్యత్తుకు ద్రోహం చేసిన వాళ్లు అవుతారు.

విద్యార్థుల సంఖ్య తరిగిపోతోంది!

పదిమంది పిల్లలు లేని బడిలో కూడా ఓ ఉపాధ్యాయున్ని, 50 మంది పిల్లలు లేని హైస్కూల్లో ఓ హెడ్మాస్టర్‌ని సబ్జెక్టుకు టీచర్‌నిచ్చినా విద్యార్థుల సంఖ్య పెరగకపోవడానికి, ఉన్నతమైన ఫలితాలు రాబట్టలేకపోవడానికి కారణాలను ఈ సందర్భంగా అన్వేషించవలసి ఉన్నది. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం అమలు చేయకపోవడం వల్ల విద్యార్థుల సంఖ్య తరిగిపోతున్నదని వాపోయిన ఉపాధ్యాయ సంఘాలు.. నేడు అన్ని పాఠశాలలు ఇంగ్లిష్ మీడియంగా మారినప్పటికీ ఇవ్వాళ గత సంవత్సరాల కంటే భిన్నంగా విద్యార్థుల సంఖ్య తగ్గటానికి తగిన కారణాలను అన్వేషించవలసి ఉన్నది. ఇటీవల అసర్ నివేదిక ప్రకటించినట్లుగా కనీసం 8వ తరగతి విద్యార్థులు ఐదవ తరగతికి, ఐదవ తరగతి విద్యార్థులు రెండవ తరగతికి సంబంధించిన కనీస సామర్థ్యాలను పొందలేకపోతున్నారని

ప్రకటించింది. గతంలో జరిగిన నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే కూడా విద్యార్థుల కనీస సామర్థ్యాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేయలేదు. పదేళ్ల తెలంగాణ ఆవిర్భావం తర్వాత తెలంగాణ రాష్ట్రం విద్యారంగంలో 27వ స్థానంలో ఉందని నివేదికలు ప్రకటించడం ఆందోళన కొలిపే అంశం. ఇందుకు టీచర్లను నిందించడం ఒక కారణం అయితే, ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా విధానాలు మరొక కారణమని స్పష్టమవుతున్నది.

కనీస వసతుల లేమితో పారిపోతూ...

గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గటానికి పాఠశాల మీద పర్యవేక్షణ లేమితో పాటు, ఒక్క టీచరు నాలుగైదు తరగతులు బోధించలేని స్థితి, గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో కనీస వసతులలేమి, కనీసం బ్లాక్ బోర్డ్‌కు నల్ల రంగు వేయించలేని, గోడలకు తెల్ల సున్నాలు కొట్టలేని దుర్గతిలో పాడుబడ్డ భవనాల్లా ప్రభుత్వ బడులు ఉండటం ఒక కారణం. పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించిన అంగన్వాడీ కేంద్రాలు కేవలం పిండి బడులుగా పాఠశాలకు దూరంగా కొనసాగడం, వాటిని స్థానిక పాఠశాలలకు అనుసంధానం చేస్తూ ప్రాథమిక విద్యను పరిపుష్టం చేయవలసి ఉన్నది. అరకొరగా ఇవి ఉన్నచోట కూడా విద్యార్థుల సంఖ్య లేకపోవడానికి మండల కేంద్రాల నుండి ఊర్లలోకి వచ్చే ప్రైవేటు పాఠశాలల బస్సులు పిల్లల్ని గద్దల్లా ఎత్తుకెళ్లడం కొనసాగుతున్నది. ఇందుకు పరిష్కారంగా ప్రైవేటు పాఠశాలలను నియంత్రించడం, ఏ గ్రామంలోని పిల్లలు ఆ గ్రామంలో చదువుకోవడానికి ప్రైవేటు బస్సులు, బడులు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది. గతంలో మన ఊరు- మనబడి పేర ఎంపికైన పాఠశాలలకు నిధులు కేటాయించి అమ్మ ఆదర్శ పాఠశాలలతో పాటుగా వాటిని ప్రభుత్వం ఆలోచిస్తున్న సెమీ రెసిడెన్షియల్‌గా మార్చవలసి ఉన్నది. అందుకు కొనసాగింపుగా బడికి వచ్చే పిల్లలకు ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్నం మంచి భోజనం, సాయంత్రం స్నాక్స్ ఇవ్వడం గూర్చి ఆలోచించాలి.

రాయడం, చదవటం కూడా రాకపోతే ఎలా

గతంలో నెలకొల్పిన మోడల్ స్కూల్స్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు విద్యారంగాన్ని మరోవైపు నెట్టివేశాయి. అట్లాంటి ప్రయత్నమే 25 ఎకరాలలో అన్ని హంగులతో ప్రభుత్వం నెలకొల్పుతున్నట్లు చెబుతున్న బడులకంటే ఇప్పటికే ఉన్న పాఠశాలలను అన్ని హంగులతో బలోపేతం చేయడం విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుంది. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలని మెరుగుపరచాలన్న సంకల్పాన్ని ఆచరణలో చూపించడానికి కృషి చేయవలసి ఉన్నది. దీనికి అనుగుణంగా ప్రమోషన్లు పొంది బదిలీలు చేయబడి కొత్తగా ఉద్యోగాల్లోకొస్తున్న వారితో సహా అధికార యంత్రాంగం ఆయా స్థాయిలో రాజకీయ నాయకులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చదివించే ఒక ప్రక్రియను ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రత్యేక అవకాశాలు కల్పించడం గూర్చి ఆలోచించాలి. అట్లాగే తరగతి గది 4 గోడల మధ్య టీచరు విద్యార్థికి మధ్య జరుగుతున్నటువంటి బోధన అధ్యయనంలో చేయవలసిన మార్పుల గురించి ఎస్సిఆర్‌టిలు, డైట్లు విస్తృతంగా పరిశోధనలు జరపాలి. మొత్తం ఇంగ్లిషులోనే బోధన కంటే కనీసం ప్రాథమిక స్థాయి వరకు తెలుగు మీడియంలో పటిష్టమైన పునాదిని ఏర్పరచడానికి విద్యావ్యవస్థను సంస్కరించవలసి ఉంది. ఇప్పుడు తెలంగాణ తరగతి గదుల్లో కొనసాగుతున్నటువంటి, సీసీఈ మోడల్‌లో విద్యార్థులకు విపరీతమైన రాత పని తప్ప చదవటం కానీ అవగాహన గానీ పెంపొందటం లేదని రుజువు అవుతున్నది. ఎఫ్.ఏ, నాలుగు ప్రాజెకులు అని, పుస్తకాలు లేకున్నా చదువుకున్న పుస్తక సమీక్షలని నిరంతరం రాయడం తప్ప విద్యార్థుల్లో కనీసం రాయడం చదవడంలో వెనుకబడి కనీస సామర్థ్యాన్ని పొందలేని స్థితి అత్యధిక శాతం పాఠశాలల్లో ఉంది. దీన్ని సమీక్షించడం ద్వారా సరిచేయవలసి ఉంది.

ఇంజినీరింగ్ సీట్ల భర్తీకి సరుకులా

స్కూళ్లల్లో, పదవ తరగతి బోర్డు ఎగ్జామ్ తప్ప మిగిలిన తరగతులలో పరీక్షల విధానం కానీ బోధన కానీ పర్యవేక్షించకపోవడం, పదవ తరగతి పరీక్షలు కూడా ప్రతి జిల్లా మొదటి స్థానంలో ఉండాలని సంకల్పం తప్ప ఉన్నతమైన ఫలితాలు కావాలన్నా ఆచరణ లేకపోవడం వల్ల కేవలం విద్యార్థులు గ్రేడ్లు పొందే జీవులుగా ఎదుగుతున్నారు. వారు ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలకు, పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ సీట్లు నింపుకోవడానికి సరుకుగా ఉపయోగపడుతున్నారు తప్ప జీవితంలో ఏదైనా ఉపాధి పొందలేని దుస్థితి కొనసాగుతున్నది. కనుక పాఠశాల విద్య నుండే విద్యార్థులను ఎటువైపు మళ్లించడం ద్వారా తెలంగాణ సమాజానికి లేదా వాళ్ల వ్యక్తిగత జీవితాల్లో వికాసానికి తోడ్పడుతుందో.. ఆలోచించే పథకాలను ప్రభుత్వం చేపట్టవలసి ఉన్నది. ఇందుకోసం ప్రభుత్వం చేస్తున్న కృషితో పాటు వేలాది రూపాయలు జీతంగా తీసుకుంటున్నటువంటి ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతతో తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయకపోతే.. ప్రభుత్వ పాఠశాలల అంపశయ్య మీద నిలబడాల్సి వస్తుంది. పదోన్నతి పొందిన ఉపాధ్యాయ సంఘాలు రానున్న రోజుల్లో రేషనైజేషన్ లేదా స్కూల్‌ల ఎత్తివేత, అప్రకటిత మూసివేతలో ప్రభుత్వ విద్యారంగానికి పేద పిల్లలకు నిరుద్యోగ అభ్యర్థులకు ద్రోహం

అమరావతికి రూ.15 వేల కోట్లు ఖాయమేనా

వరల్డ్ బ్యాంక్ గ్యారంటీ..!

అమరావతి,:ఏపీ రాజధాని అమరావతికి రూ.15 వేల కోట్ల రుణసాయం ప్రపంచబ్యాంక్ నుంచి అందించేందుకు గ్యారంటీ ఇస్తామని ఈసారి కేంద్ర బడ్జెట్ లో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఇది జరిగిన నెల రోజుల్లోపే ప్రపంచ బ్యాంక్ బృందం తాజాగా అమరావతి రాజధానికి వచ్చింది. రెండు రోజుల పాటు రాజధానిలో నిర్మాణాలను పరిశీలించిన వరల్డ్ బ్యాంక్ టీమ్ చివరిగా సీఎం చంద్రబాబుతో భేటీ అయి ఆయన విజన్ ఏంటో తెలుసుకుంది. ఈ భేటీలో వరల్డ్ బ్యాంక్ టీమ్ కీలక హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. నలుగురు సభ్యుల వరల్డ్ బ్యాంక్ టీమ్ అమరావతిలో పర్యటించి భవనాల తాజా పరిస్థితి తెలుసుకున్నాక చంద్రబాబుతో భేటీ అయింది. ఇందులో 2050 నాటికి అమరావతి జనాభా 35 లక్షలకు చేరుకుంటుందని, వీరికి ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ.15 వేల కోట్లను రుణంగా ఇవ్వాలని చంద్రబాబు కోరారు. రాజధానిలో 20 శాతాన్ని పార్కులు, పచ్చదనంతో గ్రీన్ ఏరియాగా మార్చుతామని, అమరావతిలోని ప్రతి ఒక్కరూ కాలినడకన పార్కులకు చేరుకునే స్థాయిలో వీటిని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. డ్రైనేజీ, రోడ్ల కనెక్టివిటీ, మంచినీరు, ట్రంక్ ఇన్‌ఫ్రాల్లో ఉన్నత ప్రమాణాలతో కూడిన సౌకర్యాలు అందుబాటులోకి తెస్తామన్నారు. వీటి కోసం తొలి విడతగా రూ.15 వేల కోట్లు కోరారు. అయితే గతంలో రూ.3500 కోట్లు ఇచ్చేందుకు సిద్ధమై చివరి నిమిషంలో స్థానికుల నుంచి అందిన ఫిర్యాదులతో ఆగిపోయిన ప్రపంచబ్యాంక్.. ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం వద్దనడంతో ఈ ప్రతిపాదన వెనక్కి తీసుకుంది. ఇప్పుడు పరిస్థితులు ఎలా ఉన్నాయనే అంశంపై చంద్రబాబును ప్రపంచబ్యాంక్ ఆరా తీసినట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్రంలో పరిస్థితులు మారినప్పుడు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపైనా చర్చించినట్లు సమాచారం. దీనిపై మరింత క్లారిటీ తీసుకునేందుకు మరోసారి అమరావతికి వస్తామని ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు చంద్రబాబుకు తెలిపారు. అయితే ఓవైపు కేంద్రం గ్యారంటీ ఉండటం, మరోవైపు చంద్రబాబు అమరావతి అభివృద్ధి ప్రణాళికల్ని ముందుంచిన నేపథ్యంలో ప్రపంచ బ్యాంక్ టీమ్ తదుపరి భేటీలో రూ.15 వేల కోట్ల రుణ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసే అవకాశాలున్నాయి. అదే జరిగితే సాధ్యమైనంత త్వరలో అమరావతిలో మౌలిక సదుపాయాల్పనతో పాటు ఇతర పనులు ప్రారంభం కాబోతున్నాయి.

ఎమ్మెల్సీ కవిత విడుదలలో జాప్యం..
సుప్రీం ఏం చెప్పిందో తెలుసా

హైదరాబాద్, : ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఓసారి బయటికి వచ్చి మళ్ళీ జైళ్ళోకి వెళ్ళారు.అంతకు ముందు మాగుంట రాఘవరెడ్డి అప్రూవర్‌గా మారారు. ఇటీవల ఆప్ నేత శిషోడియా జైలు నుంచి బెయిలుపై విడుదలయ్యారు. కానీ ఇదే కేసులో జైలుకెళ్ళిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇప్పటికీ విడుదల కాలేదు. పలుమార్లు కెటిఆర్,హరీష్‌రావు ఢిల్లీ పెద్దలతో చర్చలు జరిపి వచ్చారు. కవితను కూడా పరామర్శించి ధైర్యం చెప్పి వచ్చారు. బెయిల్ కోసం ఆమె పెట్టుకున్న పిటీషన్‌లను కోర్టు తీసుకోవడం లేదు.ఈ నేపథ్యంలో అసలు కవిత జైలు నుంచి విడుదల అవుతుందా.. లేక అక్కడే ఉంటుందా అనే అనుమానాలు బలపడుతున్నాయి.ఈ కేసులో ఉన్న వాళ్ళు ఒక్కొక్కరుగా బయటికి వస్తుంటే ఆమె మాత్రం విడుదల కాకపోవడానికి కారణం ఏంటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మోడీ ప్రభుత్వంతో కేసీఆర్ రాజీపడే వరకు ఆమె జైల్లోనే ఉండాలా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. లిక్కర్ స్కాకమ్ కేసులో గత మార్చి 15న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితని సీబీఐ అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి అంటే%ొ% గత 5 నెలలుగా ఆమె ఢిల్లీలోని తీహార్ జైల్లోనే ఉన్నారు. ఈ వారంలో ఆమె బెయిల్‌పై బయటకు వస్తారని ఆమె సోదరుడు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కనుక మోడీ ప్రభుత్వంతో కేసీఆర్ ఏదో విదంగా రాజీపడి ఉండవచ్చని అందరూ అనుకున్నారు. అలా అనుకోవడం తప్పన్నారు కేటీఆర్. అది తప్పో ఒప్పో అన్న సంగతి అటుంచితే ఆయన చెప్పిన్నట్లు కవితకి ఈసారి కూడా బెయిల్ రాలేదు.ఆమె బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపి ఆగస్ట్ 20కి మళ్ళీ వాయిదా వేసింది. కనీసం అంత వరకు మద్యంతర బెయిల్ ఇవ్వాలని ఆమె తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ అభ్యర్థించినా సుప్రీంకోర్టు పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ కేసులో కవితే కీలక వ్యక్తి అని,బయటికి వస్తే సాక్షులను తారుమారు చేస్తారని దర్యాప్తు సంస్థలు కోర్టుకి విన్నవించుకున్నాయి. లిక్కర్ స్కామ్‌కి సంబంధించిన సాక్ష్యాలను ఇప్పటికే ధ్వంసం చేశారని కవితపై అభియోగం ఉంది.అత్యంత ప్రభావం చూపే వ్యక్తిగా ఉన్న ఆమెకు బెయిల్ ఇవ్వవద్దని దర్యాప్తు సంస్థలు వాదిస్తున్నాయి. సీబీఐ, ఈడీ వాదనలు వినకుండా మధ్యంతర బెయిల్ కూడా మంజూరు చేయలేమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పేసింది.ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ సిఎం అర్వింద్ కేజ్రీవాల్, మాజీ డెప్యూటీ సిఎం మనీష్ సిసోడియా తదితరులందరికీ బెయిల్ ఇచ్చి కవితకు బెయిల్ ఇవ్వకపోవడం ఏమిటనే ముకుల్ రోహత్గీ వాదనలను కూడా సుప్రీంకోర్టు ధర్మాసనం పట్టించుకోలేదు. ఆమెకు బెయిల్ మంజూరు చేసే విషయంలో సీబీఐ, ఈడీలు తమ వాదనలు వినిపించాలని ఆదేశిస్తూ ఈ నెల 20కి ఈ కేసుని వాయిదా వేసింది. ఈ 15వ తేదీన దేశమంతా స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోనున్నారు. కానీ కవితకు మాత్రం స్వాతంత్ర్యం రావడం లేదని సెట్టైర్లు వినిపిస్తున్నాయి. అంతేకాదు ఇటీవల కెటిఆర్ చేసిన కామెంట్‌పైన కూడా కామెంట్లు వినిపిస్తున్నాయి. 5 నెలల్లో కవిత 11 కిలోల బరువు తగ్గారని కెటిఆర్ చెప్పగా పలువురు నెటిజెన్‌లు%ొ%బరువు తగ్గాలనుకుంటే తీహార్ జైలుకి వెళ్ళండి అంటూ మీమ్స్ వదులుతున్నారు. బిఆర్ఎస్‌ని బీజేపీలో విలీనం చేసి ఉంటే ఈపాటికి కవిత కేంద్ర మంత్రి అయ్యుండేవారు కదా అని కామెంట్లు కూడా వస్తున్నాయి. కవితకు జైలు నుంచి త్వరలోనే విముక్తి లభించాలని ఆ పార్టీ నేతలు కోరుకుంటున్నారు.

నా రాజకీయ జీవితమే ఉదాహరణ..!

అమరావతి,:రెండున్నర నెలల్లోనే చంద్రబాబు ప్రభుత్వం మీద వ్యతిరేకత కనిపిస్తోంది. ఇంటికే వచ్చే పెన్షన్ విధానం పోయింది. ఇంటికే వచ్చే రేషన్ విధానం పోయింది అని మాజీ ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ జన్మభూమి కమిటీలు వచ్చాయి. ఇ-క్రాప్, ఉచిత పంటల భీమా పోయింది. శాంతి భద్రతలు నీరుగారిపోయాయి. దిశ యాప్ కూడా పోయింది. గ్రామాల్లో ఇంటింటికీ సేవలు నిలిచిపోయాయి అని తెలిపారు. అలాగే ఆరోగ్య శ్రీ సేవలు పూర్తిగా కుంటిపడ్డాయి. ఎన్నికల కోడ్ కారణంగా.. నిలిచిపోయిన ఆరోగ్యశ్రీ చెల్లింపులను ఇవ్వడంలేదు. ప్రతిమూడునెలలకూ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చేవాళ్లం. ఇప్పుడు 2 త్రైమాసికాలు అయిపోయిన డబ్బులు ఇవ్వడంలేదు. చంద్రబాబు మోసపూరిత హామీలు కారణంగా ఎన్నికలలో ప్రజలు కాస్త అటువైపు మొగ్గారు. ఇప్పుడు ప్రజలను మళ్లీ చంద్రబాబు మోసం చేస్తున్నాడు. ఇన్ని మోసాలు, ఇన్ని అబద్ధాలు కారణంగా చంద్రబాబు పరిస్థితి ఎలా ఉంటుందో మీరు ఊహించుకోండి. కష్టాలు అనేవి లేకుండా ఉండవు. ప్రతి రాత్రి తర్వాత మళ్లీ పగలు రాక తప్పదు. నా రాజకీయ జీవితమే ఇందుకు ఉదాహరణ. వేధింపుల్లో భాగంగా నన్ను 16 నెలలు జైల్లో పెట్టారు. అయినా నిబ్బరంతో, వ్యక్తిత్వంతో నిలబడాలి అని జగన్ అన్నారు.

స్కూలు బస్సులకు ఫిట్‌నెస్ టెస్టులు చేయాలి



అమరావతి,: స్కూళ్లకు విద్యార్థులను తరలించే అన్ని వాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. అన్నమయ్య జిల్లాలో స్కూలు వ్యాను బోల్తా పడి భవిష్య అనే చిన్నారి మృతి చెందడంపై సీఎం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'అన్ని బస్సుల ఫిట్‌నెస్‌పై అధికారులు స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టాలి. ఫిట్‌నెస్ లేని బస్సుల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి' అని సీఎం స్పష్టం చేశారు. పరిశ్రమల స్థాపనలో రాష్ట్రానికి ఉన్న బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగి తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. కొత్త పారిశ్రామిక విధానం రూపకల్పనపై సీఎం సమీక్ష చేశారు. 'దేశంలో మొదటి 5 రాష్ట్రాలతో పోటీ పడేలా, వృద్ధి రేటు 15% లక్ష్యంగా కొత్త పారిశ్రామిక విధానం ఉండాలి. పారిశ్రామికాభివృద్ధికి చెందిన ముఖ్య పాలసీలు వంద రోజుల్లోగా తీసుకురావాలి' అని సీఎం వెల్లడించారు. సీఎం చంద్రబాబును ఉండవల్లిలోని ఆయన నివాసంలో బీజేపీ రాష్ట్రాధ్యక్షురాలు దగ్గుబాటి పురందీశ్వరి మర్యాదపూర్వకంగా కలిశారు. వీరిద్దరూ రాజకీయ, అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే నామినేటెడ్ పోస్టులు, విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలపై కూడా వీరు చర్చించినట్లు సమాచారం. కాగా నామినేటెడ్ పోస్టుల్లో బీజేపీకి 10 శాతం పదవులు కేటాయించినట్లు వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే.

అంతరిక్షం నుంచి అంతుచిక్కని రేడియో సిగ్నల్స్



న్యూఢిల్లీ,: అంతరిక్షం నుంచి వెలువడుతున్న వింత రేడియో సిగ్నల్స్ శాస్త్రవేత్తలను తెగ ఆశ్చర్యపరుస్తున్నాయి. ఖగోళ శాస్త్రవేత్తలు తాజాగా ఆస్ట్రేలియాలోని మూడు వేర్వేరు ప్రాంతాల గుండా ఒకే కక్ష్యలో తిరుగుతూ ప్రతి గంటకు పునరావృతమవుతున్న రేడియో సిగ్నల్స్‌ను గుర్తించారు.

మరి వీటి గురించి శాస్త్రవేత్తలు ఏమంటున్నారంటే..

రేడియో సిగ్నల్స్ గురించి ఇప్పటికే కొన్ని సిద్ధాంతాలు ఉన్నప్పటికీ, తాజాగా కనిపించిన వింత సిగ్నల్స్ శాస్త్రవేత్తల ముందు మరిన్ని సవాళ్లను ఉంచాయి. ఆస్ట్రేలియన్ స్క్వేర్ కిలోమీటర్ అర్రే పాత్‌ఫైండర్ (ఏఎస్‌కేఏపీ)రేడియో టెలిస్కోప్ ద్వారా సేకరించిన డేటాలో ఈ తరహాలోని మొదటి సిగ్నల్ కనిపించింది. ఇది ప్రతి 53.8 నిమిషాలకు పునరావృతమవుతున్నట్లు శాస్త్రవేత్తలు గమనించారు. ఈ సిగ్నల్ మూడు వేర్వేరు రాష్ట్రాల గుండా వెళుతోంది. ఈ సిగ్నల్ 10 నుంచి 50 సెకన్ల మధ్య ప్రకాశవంతమైన వెలుగులను విరజిమ్ముతోంది. ఈ రేడియో తరంగాలు అన్నీ ఒకే దిశలో పాయింట్ అవుతున్నాయి. దీనిపై అధ్యయనం సాగిస్తున్న డాక్టర్ మనీషా కాలేబ్ మాట్లాడుతూ ఈ రేడియో సిగ్నల్ మూడు విభిన్న ఉద్గార స్థితులను ప్రదర్శిస్తుండటం విచిత్రంగా ఉందని, దీని లక్షణాలు పూర్తి భిన్నంగా ఉన్నాయని అన్నారు. దక్షిణాఫ్రికాలోని మీర్‌కాట్ రేడియో టెలిస్కోప్ ఈ సిగ్నల్స్‌ను గుర్తించడంలో కీలక పాత్ర పోషించింది. ఈ విభిన్న సంకేతాలను ఉత్పత్తి చేస్తున్న రేడియో సిగ్నల్ వెనుక ఏమి ఉందనే దానిపై పరిశోధనలు సాగుతున్నాయి. శాస్త్రవేత్తలు తెలిపిన వివరాల ప్రకారం ఇది న్యూట్రాన్ నక్షత్రం లేదా వైట్ డ్వార్ఫ్ నుండి వెలువడుతున్నట్లు తెలుస్తోంది. ఈ సిగ్నల్‌కున్న విచిత్రమైన లక్షణాలు ఇప్పటివరకూ ఉ?న్న భౌతిక శాస్త్ర వివరణలకు అందని విధంగా ఉన్నాయి. న్యూట్రాన్ నక్షత్రాలు, వైట్ డ్వార్ఫ్ మధ్య కొన్ని తేడాలు ఉన్నాయి. అవి రెండూ భారీ నక్షత్రాల నుండి ఉత్పన్నమవుతాయి. న్యూట్రాన్ నక్షత్రాలు క్రమం తప్పకుండా రేడియో తరంగాలను విడుదల చేస్తాయి. వైట్ డ్వార్ఫ్ ఎలక్ట్రాన్ క్షీణించిన మూలకం. న్యూట్రాన్ నక్షత్రం అనేది న్యూట్రాన్ క్షీణించిన మూలకం . వైట్ డ్వార్ఫ్ అనేది భారీ వ్యాసార్థాన్ని కలిగి ఉంటుంది. ఇది న్యూట్రాన్ నక్షత్రం కంటే తక్కువ సాంద్రత కలిగి ఉంటుంది. కాగా అంతరిక్షం నుంచి పునరావృతమయ్యే ఇటువంటి రేడియో సిగ్నల్స్ శాస్త్రవేత్తలను ఆశ్చర్యపరడచం ఇదేమీ మొదటిసారికాదు. కొన్ని సంవత్సరాల క్రితం కూడా ఇటువంటి సిగ్నల్స్‌ను గుర్తించారు. అయితే ఇది న్యూట్రాన్ నక్షత్రం నుండి వచ్చినదా, లేదా అంతుచిక్కని వైట్ డ్వార్ఫ్ పల్సర్ నుంచి వచ్చినదా అనేది మరిన్ని పరిశోధనలతో వెల్లడికానుంది. దీనిపై శాస్త్రవేత్తలు మరింత లోతుగా అధ్యయనం సాగిస్తున్నారని డాక్టర్ మనీషా కాలేబ్ తెలిపారు.

స్వచ్ఛ గాలి కేరాఫ్ ఏపీ

రాష్ట్రంలో సత్ఫలితాలిస్తున్న కాలుష్య నివారణ చర్యలు
పొల్యూషన్ తగ్గించేందుకు 2019లో దేశవ్యాప్తంగా 131 పట్టణాలు ఎంపిక చేసిన కేంద్రం
అందులో 13 ఆంధ్రప్రదేశ్ నుంచే కాలుష్య నివారణకు ప్రత్యేక చర్యలు
విజయవాడ సహా ప్రధాన పట్టణాల్లో గణనీయంగా తగ్గుతున్న కాలుష్యం



అమరావతి: రాష్ట్రంలో 13 పట్టణాల్లో వాతావరణ కాలుష్యం తగ్గించడంపై నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్‌సీఏపీ) కింద చేపట్టిన కార్యక్రమం సత్ఫలితాలను అందిస్తోంది. దేశవ్యాప్తంగా 131 పట్టణాలు, 10 లక్షలకు పైగా జనాభా ఉన్న నగరాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో వాయుకాలుష్యం తగ్గించే విధంగా 2019లో ఈ కార్యక్రమాన్ని కేంద్రం ప్రారంభించింది. 2025-26 నాటికి వాతావరణ కాలుష్యాన్ని ఆయా ప్రాంతాల్లో తగ్గించడం ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. 2023-24లో నమోదైన వాతావరణ కాలుష్యం డేటా ప్రకారం..దేశవ్యాప్తంగా 131 పట్టణాల్లో అత్యధిక కాలుష్యం నమోదవుతుండగా... అందులో ఏపీ నుంచి 13 ప్రాంతాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా చూస్తే అత్యధికంగా ఢిల్లీ 208 పీఎం10తో తొలి స్థానంలో నిలిచింది. దేశస్థాయిలో విశాఖ 30వ స్థానంలో, కడప 128వ స్థానంలో నిలిచాయి. కాలుష్యం పెరుగుదలలో పీఎం10 (వాతావరణంలో పీల్చుకునే స్థాయిలో ఉండే 10 మైక్రోమీటర్ల వ్యాసం కలిగిన ముతక కణాలు) స్థాయి 120 పాయింట్లతో ఏపీలో విశాఖ తొలి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో రాజమహేంద్రవరం, విజయనగరం, ఏలూరు నిలిచాయి. 42 పీఎం10 స్థాయితో ఏపీలో కడప చివరి స్థానంలో నిలిచింది.

విజయవాడలో తగ్గుముఖం

ఈ పథకం అమలు తర్వాత రాష్ట్రంలోని ప్రధాన పట్టణాల్లో కాలుష్యం తగ్గుముఖం పట్టినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఎన్‌సీఏపీ చర్యలతో విజయవాడ, కడప, కర్నూలు, నెల్లూరు వంటి పట్టణాల్లో కాలుష్యం తగ్గుముఖం పట్టింది. 2022-23లో విజయవాడలో పీఎం10 స్థాయి 90 పాయింట్లుగా ఉంటే అది 2023-24కు 61 పాయింట్లకు చేరింది. ఇదే సమయంలో కడపలో 57 నుంచి 42కు, నెల్లూరులో 56 నుంచి 52కు, కర్నూలులో 64 నుంచి 56కు తగ్గినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అయితే విశాఖలో వాతావరణ కాలుష్యం పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇక్కడ 2022-23లో పీఎం10 స్థాయి 116 పాయింట్లుగా ఉండగా అది 2023-24 నాటికి 120 పాయింట్లకు పెరిగింది. రాజమహేంద్రవరంలో 68 నుంచి 76, గుంటూరులో 60 నుంచి 61 పాయింట్లకు పెరిగింది. జనాభా పెరుగుదల, పారిశ్రామిక పురోగతి ఎక్కువ అవడం, స్థానికంగా వాతావరణ మార్పులు చోటుచేసుకోవడం తదితర కారణాల వల్ల ఈ ప్రాంతాల్లో కాలుష్యం పెరుగుతున్నట్లు తెలిపింది.

ఏపీలో ఇప్పటివరకు రూ.109.78 కోట్ల వినియోగం

వాతావరణంలో పీఎం10, పీఎం 2.5 స్థాయిలను ప్రస్తుతమున్న స్థాయి నుంచి 2025-26కి కనీసం 40% తగ్గించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం 131 పట్టణాలకు రూ.19,614 కోట్లను కేటాయించింది. 10 లక్షల కంటే అధిక జనాభా కలిగిన నగరాల్లో ఈ మొత్తాన్ని 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు విడుదల చేస్తుండగా.. మిగిలిన పట్టణాలకు స్థానిక సంస్థల ద్వారా విడుదల చేస్తోంది. ఈ మొత్తంలో ఇప్పటివరకు రూ.11,211.13 కోట్లను ఖర్చు చేసింది. ఎన్‌సీఏపీ కింద ఏపీ నుంచి ఎంపికైన 13 పట్టణాలకు ఇప్పటివరకు రూ.361.09 కోట్లు విడుదల చేయగా అందులో రూ.109.78 కోట్లను ఖర్చు పెట్టారు. వాతావారణ కాలుష్యానికి కారణమైన రహదారులపై దుమ్ము, వ్యర్థాలను తగలపెట్టడం, వాహన, పారిశ్రామిక కాలుష్యం, నిర్మాణ రంగ వ్యర్థాలు వంటి వాటిని గుర్తించి వాటిని నియంత్రించడంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నాయి.

భావి ఒలింపిక్స్‌కు వడదెబ్బ!

ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఎండలు
2050 నాటికి చాలా నగరాలకు ఒలింపిక్స్ నిర్వహణ కలే!
ప్రారంభ వేడుకల సందర్భంగా వర్షం...
తర్వాత వారంపాటు దంచి కొట్టిన ఎండలు...
వారం పాటేమో ఆహ్లాదకర వాతావరణం...
ముగింపు రోజు మరోసారి ఠారెత్తించిన ఎండలు...

ఇదీ పారిస్ ఒలింపిక్స్‌తో వాతావరణం ఆటాడుకున్న తీరు. నాలుగేళ్లకోసారి జరిగే ఒలింపిక్ క్రీడా వేడుకల నిర్వహణను దేశాలన్నీ అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తాయి. కానీ 2050 నాటికి చాలా దేశాలకు ఒలింపిక్స్ నిర్వహణ కలగానే మిగలనుంది. ఆయా దేశాల్లో ఎండలు ఇప్పటికే ఠారెత్తిస్తుండటం, 2050కల్లా ప్రమాదకర స్థాయిని దాటేలా ఉండటమే ఇందుకు కారణం. ఒలింపిక్స్ జరిగేదే ప్రధానంగా వేసవిలోనే. కనుక ఉష్ణోగ్రతలు 27.8 డిగ్రీల సెల్సియస్ దాటితే వాటి నిర్వహణను రద్దు చేయాలన్నది అంతర్జాతీయ క్రీడా నిపుణుల సిఫార్సు. ఆ లెక్కన గతంలో ఒలింపిక్ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన అట్లాంటా (అమెరికా), బీజింగ్ (చైనా), ఏథెన్స్ ((గ్రీస్), టోక్యో (జపాన్) వంటి పలు నగరాలకు ఇంకెప్పటికీ ఆ అవకాశం దక్కబోదు. ఆ నగరాల్లో వేసవిలో ఎండలు మండిపోవడం పరిపాటిగా మారింది. అంతేకాదు, వచ్చే (2028) ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వబోయే అమెరికాలోని లాస్ ఏంజెలెస్ ఎండలపరంగా చూసుకుంటే ఏ మేరకు సురక్షితమన్న ఆందోళన ఇప్పట్నుంచే మొదలైంది. ఆదివారం అక్కడ ఉష్ణోగ్రతలు ఏకంగా 34 డిగ్రీలు దాటేయడమే ఇందుకు కారణం! పారిస్‌లో ఒలింపిక్స్ ముగింపు వేడుకల సందర్భంగా ఆదివారం ఏకంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి! వాతావరణ మార్పులు ప్రపంచాన్ని ఎంతగా అతలాకుతలం చేస్తున్నాయో, రోజురోజుకూ ప్రమాదం అంచులకు నెడుతున్నాయో చెప్పేందుకు ఈ పరిణామం మరో తార్కాణమని పర్యావరణ నిపుణులు అంటున్నారు. ప్రపంచంలోని ప్రధాన నగరాల్లో చాలావరకు 2050 నాటికి ఒలింపిక్స్ నిర్వహించేందుకు అనువైన పరిస్థితులు ఉండబోవని ప్రఖ్యాత క్లైమేట్ సైన్స్, అనలిటిక్స్ స్వచ్ఛంద సంస్థ 'కార్బన్‌ప్లాన్' హెచ్చరించింది. వాటిలో ఉష్ణోగ్రతలు భరించలేనంతగా పెరిగిపోతాయని పేర్కొంది. వాతావరణ మార్పుల ధోరణి ఆధారంగా రూపొందించిన గణాంకాలతో విడుదల చేసిన తాజా నివేదికలో సంస్థ ఈ మేరకు పేర్కొంది.

ఎన్నో సమస్యలు...

ఎండలు సురక్షితమైన ఉష్ణోగ్రత పరిధిని దాటితే ఒలింపిక్స్ నిర్వహణకు ఎదురయ్యే సమస్యలు అన్నీ ఇన్నీ కావు... ప్రఖ్యాత అథ్లెట్లు చాలా మంది ప్రధానంగా చలి దేశాల నుంచే వస్తారు. ఈ స్థాయి ఎండలను వాళ్లు అస్సలు తట్టుకోలేరు దాంతో క్రీడాకారులు ఎండకు సొమ్మసిల్లిపోవడం, వడదెబ్బ బారిన పడటం వంటి సమస్యలు పొంచి ఉంటాయి ఇవి వారిలో తీవ్ర అనారోగ్యానికి, కొన్ని సందర్భాల్లో మరణానికి కూడా దారితీసే ప్రమాదం ఉంటుంది. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో ప్రతి 100 మంది అథ్లెట్లలో ఒకరు ఎండలకు తాళలేక కళ్లు తేలేశారు! దాంతో మారథాన్, వాకింగ్ వంటి ఈవెంట్లను పర్వతప్రాంత నగరమైన సపోరోకు మార్చినా లాభం లేకపోయింది. ఆరుగురు వాకర్లు, రన్నర్లు వడదెబ్బ బారిన పడ్డారు.

ఇలా కొలుస్తారు...

సమస్యలకు దారితీసే స్థాయి ఎండ వేడిమిని వెట్ బల్బ్ గ్లోబ్ టెంపరేచర్‌గా పిలుస్తారు. వేడి, తేమ, గాలి వేగం, సూర్యుని కోణం, మేఘావరణం వంటి పలు అంశాల ప్రాతిపదికన దీన్ని నిర్ణయిస్తారు. ఆ లెక్కన ఒలింపిక్స్ నిర్వహణకు సురక్షితమైన ఉష్ణోగ్రత పరిధి 27.8 డిగ్రీ సెల్సియస్‌గా నిర్ణయించారు. ఎండలు అంతకు మించితే పోటీల వాయిదా, అవసరమైతే రద్దు తప్పనిసరని అంతర్జాతీయ క్రీడా నిపుణులు చెబుతారు.

వచ్చే ఒలింపిక్స్ సంగతి ఏమిటీ

2028 ఒలింపిక్స్‌కు వేదిక అమెరికాలోని లాస్ ఏంజెలెస్. అక్కడ పసిఫిక్ గాలుల కారణంగా వాతావరణం సాధారణంగా ఆహ్లాదకరంగా ఉంటుంది. కనుక పెద్దగా సమస్య ఉండదని భావించారు. కానీ ఒకట్రెండేళ్లుగా లాస్ ఏంజెలెస్‌లో ఎండలు గట్టిగానే ప్రతాపం చూపుతున్నాయి. తాజాగా ఆదివారం 34 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ స్థాయి ఉష్ణోగ్రతలు అక్కడ క్రమంగా పరిపాటిగా మారుతుండటం ఒలింపిక్ కమిటీని ఇప్పటినుంచే ఆందోళనపరుస్తోంది. 2032 ఒలింపిక్స్‌కు ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్ వేదిక కానుంది. వేసవిలో అక్కడ కూడా ఎండలు ఠారెత్తిస్తాయి. కానీ ఒలింపిక్స్ నిర్వహించే జూలై చివరి నాటికి శీతాకాలమే ఉంటుంది. కనుక పెద్దగా సమస్య ఉండబోదని భావిస్తున్నారు.

మనకు కష్టమే!

2036 ఒలింపిక్స్ వేదిక ఎంపిక మాత్రం నిర్వాహకులకు పెద్ద పరీక్షగానే మారనుంది. అందుకు బిడ్స్ వేసిన ఆరు దేశాల్లో భారత్ కూడా ఉండటం విశేషం. అహ్మదాబాద్‌లో ఈ విశ్వ క్రీడా సంరంభాన్ని నిర్వహించాలని కేంద్రం పట్టుదలగా ఉంది. ఇండొనేసియా నూతనంగా నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక రాజధాని నుసంతర, దోహా (ఖతర్), ఇస్తాంబుల్ (తుర్కియే), వార్సా (పోలండ్), శాంటియాగో (చిలీ) కూడా బరిలో ఉన్నాయి. కానీ ఉష్ణోగ్రతల కోణంలో చూస్తే అహ్మదాబాద్, న్రుసంతర, దోహాల్లో ఒలింపిక్స్ నిర్వహణ అస్సలు సాధ్యపడకపోవచ్చు. ఇది అంతిమంగా వార్సా, శాంటియాగోలకు అడ్వాంటేజ్‌గా మారొచ్చు. వాటి తర్వాత ఇస్తాంబుల్ కూడా ఉష్ణోగ్రతపరంగా కాస్త అనువుగానే ఉండనుంది. నవంబర్, డిసెంబర్ మాసాల్లో అనుమతించే పక్షంలో అహ్మదాబాద్‌కు చాన్సుంటుంది.